ప్రజాశక్తి
సోమవారం 19 డిసెంబర్ 2022 8 పేజీలు


ప్రకాశం


బాపట్ల

బిజెపి ప్రజావ్యతిరేక విధానాల్ని
ప్రజలు తిప్పికొట్టాలి

- రాజ్యాంగ లౌకిక స్వభావాన్ని కాపాడుకోవాలి
- 'చర్చావేదిక'లో ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు పిలుపు


మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను ప్రజలు తిప్పి కొట్టాలని, రాజ్యాంగ లౌకిక స్వభావాన్ని కాపాడుకోవాలని ఎమ్మెల్సీ కెఎస్.లక్ష్మణరావు పిలుపునిచ్చారు. స్థానిక ఎల్‌బిజి భవన్‌లో ఆదివారం లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఆధ్వర్యంలో 'మతోన్మాదం – రాజ్యాంగ విలువలు – ప్రజలపై ప్రభావాలు' అనే అంశంపై చర్చావేదిక ఆదివారం జరిగింది. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ లక్ష్మణరావు మాట్లాడుతూ నేడు బిజెపి ప్రజలను హిందూ.. ముస్లిం అనే మత పరమైన వేదికలుగా మార్చి పరిపాలన చేస్తోందన్నారు. భారత రాజ్యాంగ బిన్నత్వాన్ని నాశనం చేస్తూ భారతీయతను దెబ్బతీస్తోందన్నారు. అన్ని మతాల సంప్రదాయాలను నాశనం చేస్తూ పరిపాలన చేస్తోందని, ఈ విధానాలను ప్రజలు ఉమ్మడిగా తిప్పికొట్టాలన్నారు. ఒకే భాష.. ఒకే ప్రాంతం.. ఒకే పాలన తీసుకురావడానికి ప్రయత్నం చేస్తోందన్నారు. జమ్మూకాశ్మీర్ ఆర్టికల్ 370 రద్దు చేసి.. వారి హక్కులకు భంగం కలిగించిందన్నారు. ప్రజలందరూ కలిసికట్టుగా భారత దేశ సంస్కృతిని భాషలను కాపాడుకుంటూ కలిసికట్టుగా ఉండాలన్నారు. చట్టాలను రద్దు చేస్తోందని, భారత రాజ్యాంగ లౌకిక స్వభావాన్ని రక్షించుకోవాలన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను అన్ని వర్గాల ప్రజలు తిప్పికొట్టాలని కోరారు. కార్యక్రమంలో వేదిక జిల్లా నాయకులు ఎస్‌కె సర్దార్ ప్రసంగించారు. కార్యక్రమానికి లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు ఎవి.పుల్లారావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో మేధావులు, ప్రజలు పాల్గొన్నారు.

పొగాకు రైతులకు
సాయమేదీ?


ఇటీవల తుపాను కారణంగా దెబ్బతిన్న పొగాకు పంట (ఫైల్)

- పట్టించుకోని కేంద్ర ప్రభుత్వం
- రుణాల రీషెడ్యూల్ కోరుతున్న రైతులు
- కొత్త రుణాల కోసం ఎదురుచూపులు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

వర్షాలకు పొగాకు తోటలు వదలిపోయాయి. వర్షాలు తగ్గాక తోటలు తిప్పకుంటాయని ఆశగా ఎదురుచూసిన రైతులకు నిరాశే ఎదురైంది. ఇప్పుడు బీడు పొగాకు తోటలు నిలువునా ఎండి పోతున్నాయి. కోస్తా ప్రాంత మండలాల్లో 80 శాతానికి పైగా తోటలు చేజారిపోయాయి. ఉన్నవి కూడా దిగుబడి వచ్చే పరిస్థితి లేదు. దిక్కుతోచని స్థితిలో రైతులున్నారు. అయితే తిరిగి సాగు చేసుకునేం దుకు రైతులు సన్నద్ధంగా ఉన్నారు. ఏ వైపు నుంచీ సాయం కనిపించడం లేదు.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలో 23,962 బ్యారన్లు ఉన్నాయి. వీటి కింద 50 వేల హెక్టార్లకు పైగా సాగవుతుంది. ఈ ఏడాది రాష్ట్రంలో 142 మిలియన్ కిలోల పంటకు అనుమతి ఇచ్చారు. కర్ణాటకలోనూ ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. అక్కడ పంట తగ్గింది. దీంతో రాష్ట్రంలో పొగాకు రైతులకు సానుకూలంగా ధరలు ఉంటాయని అందరూ భావించారు. సాగు కూడా వర్షాలకు ముందు బాగానే ఉంది. వర్షాలు నిలువునా ముంచాయి. ఇప్పుడు తిరిగి సాగు చేసుకునేందుకు కొందరు రైతులు సన్నాహాల్లో ఉన్నారు. పెట్టుబడి పెద్ద సమస్యగా మారింది. ఇప్పటికే బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలను పెట్టుబడి రూపంలో పొలాల్లోనే పెట్టేశారు. పంట చేతికి అందే దశలో నష్టం జరిగింది. కొండపి ప్రాంతాల్లో ఒకసారి మాత్రమే ఆకు కొట్టారు. టంగుటూరు, ఒంగోలు, నాగులుప్పలపాడు, మద్దిపాడు, సంతనూతలపాడు, కొరిశపాడు మండలాల్లో ఇంకా పచ్చాకు కొట్టే సమయం రాలేదు. ఈ నెలలోనే ముమ్మరంగా తోటలు పెరిగి పచ్చాకు కొట్టే పనులు సాగేవి. మంచి సమయంలో వర్షాలు ముంచాయి. ఎదిగే తోటలను నేలవాల్చాయి. ఎకరాకు కనీసం రూ.50 వేలకు పైగానే పెట్టుబడి పెట్టారు. ఉన్న తోటలు పనికిరాకుండా పోయాయి. ఉంచినా దిగుబడి నాణ్యత తగ్గుతుందని భయపడుతున్నారు. లోగ్రేడుగా మారుతుందని చెబుతున్నారు. కొత్తగా నాట్లు వేసుకుంటే పంట సకాలంలో చేతికి వస్తుందా? లేదా? అనే సంశయం కూడా ఉంది. వెనుకంజలో వేసిన ప్రాంతాల్లో తిరిగి నాట్లు వేసుకునే వీలుంది. తీసుకున్న పంట రుణాలను వడ్డీ లేకుండా రీషెడ్యూల్ చేయాలని రైతులు కోరుతున్నారు. తిరిగి కొత్తగా రుణాలు కనీసం బ్యారన్‌కు రూ.50 వేలు ఇచ్చే ఏర్పాట్లు చేస్తే రైతులకు కొంత ఊరట కలుగుతుందని భావిస్తున్నారు. పొగాకు బోర్డు ఈడీ అద్దంకి శ్రీధర్‌బాబు కూడా జిల్లాకు వచ్చారు. తెలుగుదేశం ఎమ్మెల్యేలు వినతిపత్రం ఇచ్చారు. రైతులను ఆదుకోవాలని, కొన్ని ప్రత్యామ్నాయాలను సూచించారు. అందుకు కేంద్రం సానుకూలంగా కనిపించడం లేదు. ఎందుకంటే పొగాకు రాష్ట్ర పరిధిలో లేదు. కేంద్రం ఆధీనంలో ఉంది. పొగాకుపైనే సుంకాల రూపంలో ఏటా రూ.40 వేల కోట్ల రూపాయలు కేంద్రానికి ఆదాయం వస్తోంది. వీటిలో ఒక శాతం పొగాకు రైతులకు కేటాయించినా చాలా మేలు జరుగుతుంది. అయితే కేంద్రం రూపాయి కూడా ఇచ్చే పరిస్థితి కనిపించడం లేదు. ఎంపీలకు పట్టడం లేదు. దీన్ని కేంద్రం దృష్టికి తీసుకుపోయి కేంద్ర బృందాలను తెచ్చే యత్నాలు కూడా కనిపించడం లేదు. నాలుగేళ్ల క్రితం పొగాకు రైతుల ▶ 2లో

ఆ రైతులకు
పరిహారం లేనట్టే.!

- కోసిన వరికి నష్టం వర్తించదంటున్న ప్రభుత్వం
- కోయక ముందు పోయిన పంటల నమోదు
- పశ్చిమ ప్రాంతంలోని మూడు మండలాల్లో పంట నష్టం జరగలేదట.!



ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మాండూస్ తుపానుకు నష్టపోయిన వరి రైతుకు కన్నీరే మిగలనుంది. కోసిన తరువాత నీటమునిగిన పంటకు ప్రభుత్వం నుంచి రైతుకు ఎటువంటి నష్టపరిహారమూ అందేలా లేదు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో కోసిన వరి చేలు రెండు వేల ఎకరాలకు పైగా నీట మునిగింది. దీనికి రెట్టింపు విస్తీర్ణంలో వరి చేలు ఆరకముందే రైతులు కుప్పలు వేశారు. ఇలా కుప్పలు వేసిన ధాన్యం రంగు మారుతుందని రైతులు అంటున్నారు. నీట మునిగిన వరిచేలు కొన్ని ప్రాంతాల్లో 80 శాతానికి పైగా దెబ్బతింది. కోసిన తరవాత జరిగిన వరి పంట నష్టానికి పంటలు బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటి నష్ట పరిహారాలేవీ వర్తించవని ఇటీవల వ్యవసాయ శాఖాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వ్యవసాయ శాఖ కమిషనర్ తేల్చి చెప్పారు. చెరువుల కింద, పల్లపు ప్రాంతాల్లో కోయని వరిచేలు దెబ్బ తింటే, ఆ విస్తీర్ణం నమోదు చేయాలని సూచించారు. ఈ తరహా పంట నష్టం వివరాలను ఈ నెల 21లోపు నమోదు చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో క్షేత్రస్థాయిలో వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది పరిశీలించి పంట నష్టం అంచనా వేసి నివేదిక ఇవ్వనున్నారు.

ఆ మూడు మండలాల్లో నష్టం లేదా.?

నూతన ప్రకాశం జిల్లాలో మొత్తం 38 మండలాలకు గాను 35 మండలాల్లో పంట నష్టం వాటిల్లినట్లు అధికారులు లెక్కలు తేల్చారు. ఆ మండలాల్లోనే పంట నష్టం అంచనాలు వేసేందుకు సిద్ధమయ్యారు. కాగా యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో పంట నష్టం జరగనట్లు తేల్చారు. దీంతో ఈ మూడు మండలాల్లో పంటలకు నష్టం వాటిల్లినా రైతులకు పరిహారం అందే పరిస్థితి లేదు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో పంటల నష్టం జరగనట్లు తేల్చారు. మాండూస్ తుపాను ప్రభావం లేనట్లు గుర్తించారు. దీంతో రైతన్నలు వేలాది రూపాయలు పెట్టుబడులు పెట్టి నష్టపోయినా ▶ 2లో


సమస్య తెలుసుకుంటున్న ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

పెత్తందారులు
పేదల భూములు వదిలివెళ్లాలి

- లేకుంటే వాళ్లే స్వాధీనం చేసుకుంటారు
- ఐద్వా రాష్ట్ర కార్యదర్శి రమాదేవి

ప్రజాశక్తి-బల్లికురవ

ప్రభుత్వం ద్వారా దళితులకు లభించిన భూములకు వారే యజమాని అని, ఆక్రమించుకున్నంత మాత్రాన యజమాని కాలేరని, ఆక్రమణదారులు వెంటనే భూములను వదిలివెళ్లాలని, లేని పక్షంలో ప్రస్తుత పంట తర్వాత వాళ్లే స్వాధీనం చేసుకుంటారని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి.రమాదేవి పెత్తందారులను హెచ్చరించారు. ఆమె మండలంలోని కూకట్లపల్లిలో ఆక్రమణకు గురైన దళితుల భూములను పరిశీలించారు. అనంతరం బాధితులు ఏర్పాటుచేసిన ప్రత్యేక సమావేశంలో మాట్లాడారు. 30 సంవత్సరాల క్రితం ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం భూములు ఇచ్చిందన్నారు. అవి ప్రస్తుతం అన్యాక్రాంతమై పెత్తందారుల ఆధీనంలో ఉన్నాయన్నారు. ఇప్పటి వరకు అక్రమంగా అనుభవించిన మీరు శాంతియుతంగా భూములను పేదలకు అప్పజెప్పి.. వెళ్లిపోవాలని పెత్తందారులను డిమాండ్ చేశారు. లేని పక్షంలో దళితులే భూములను స్వాధీనం చేసుకుంటారని హెచ్చరించారు. గత రెండు నెలల నుండి పేదలు అధికారుల చుట్టూ తిరుగుతున్నప్పటికీ పట్టించుకోక పోవడం దుర్మార్గమన్నారు. తమ సంపూర్ణ మద్దతు పేదలకు ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం బాపట్ల జిల్లా ఉపాధ్యక్షులు తంగిరాల వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి గొల్లపూడి అంజయ్య, భూసాధన కమిటీ కన్వీనర్ ముట్లూరి లాజాను పాల్గొన్నారు.

పొగాకు రైతులకు సాయమేదీ?

(మొదటిపేజీ తరువాయి)

ఆత్మహత్యల పరంపర మొదలైనపుడు కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ జిల్లాకు వచ్చారు. పొగాకు సమస్యలపై కొంత దృష్టి సారించారు. తర్వాత వదిలేశారు. ఈ ఏడాదీ బోర్డు నుంచి నష్టాలు అంచనా వేసి రైతులను ఆదుకునే చర్యలు తీసుకోవాలి. బ్యాంకులకు ఆదేశాలు ఇవ్వాలి. అందుకు తగిన ప్రయత్నాలు లేవు. రాష్ట్ర ప్రభుత్వం పరిధిలో ఉన్న పంటలకు ఎంతో కొంత పరిహారం ఉంది. 33 శాతంపైగా దెబ్బతిన్న పంటలకు హెక్టారుకు రూ.10 వేలు పరిహారమైనా ఉంది. పొగాకు పంటకు ఈ పరిహారం కూడా కేంద్రం నుంచి లేదు. రాష్ట్రం కూడా పొగాకు పంటను తమ పరిధిలో లేదనే సాకుతో పట్టించుకోవడం లేదు. పాలకపక్ష ప్రజాప్రతినిధులు కేంద్రంపై ఒత్తిడి చేయాలి. దీన్ని పెద్ద సమస్యగా భావించాల్సి ఉంది. ఆ దిశగా యత్నాలు మాత్రం కనిపించడం లేదు. పంటనష్టాలపై కనీసం సమీక్ష కూడా ఏర్పాటు చేయలేదు. సిఎం చివాట్లతో అందరూ గడప గడపకూ తిరిగే పనిలో ఉన్నారు. రైతుల గురించి పట్టిం చుకునే పరిస్థితి కనిపించడం లేదు. పొగాకు బోర్డు సభ్యులు మారెడ్డి సుబ్బారెడ్డి కూడా పొగాకు రైతులను ఆదుకోవాలని, రుణాలు రీషెడ్యూల్ వంటి అంశాలతో మాజీ మంత్రి బాలినేనికి వినతిపత్రం ఇచ్చారు. కేంద్రంపై ఒత్తిడి చేయాలని సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పొగాకు రైతుల సమస్యపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది.

ఆ రైతులకు పరిహారం లేనట్టే.!

(మొదటిపేజీ తరువాయి)

పరిహారం అందదని తెలుసుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. త్రిపురాంతకం, పుల్లలచెరువు మండలాల్లో ఎనిమిది వేల ఎకరాల్లో వరి పంట సాగు చేశారు. సుమారు రెండు వేల ఎకరాల్లోని పంటను కోసి కుప్పలు వేశారు. ఓదెలన్నీ తడిసిపోయాయి. తీవ్ర నష్టం వాటిల్లింది. అదే విధంగా వందలాది ఎకరాల పత్తి, మినుము, వేలాది ఎకరాల్లో మిర్చి తోటలు నీట మునిగాయి. కాసిన కాపంతా నేలపాలైంది.

భరోసా ఇవ్వాల్సిన ప్రభుత్వం..

భరోసా ఇచ్చి ఆదుకోవాల్సిన ప్రభుత్వం నిబంధనల పేరుతో నష్ట పరిహారం ఎగ్గొట్టాలని చూస్తోంది. ప్రభుత్వం నుంచి ఏ మాత్రమైనా నష్ట పరిహారం అందుతున్న ఆశ రైతుకు లేకుండా పోయింది. ఎకరాకు రూ.20 వేల నుంచి రూ. 50 వేలకు పైగా రైతులు పెట్టుబడులు పెట్టారు. నీట మునిగిన పంట పెట్టుబడులకు కూడా రాదని రైతులు వాపోతున్నారు. పెట్టుబడికి తోడు.. కౌలు ఇవ్వాల్సి వుండడంతో కౌలు రైతులు మరింత చితికిపోనున్నారు. రైతులు, కౌలు రైతులు మాండూస్ దెబ్బకు కోలుకోలేని స్థితికి నెట్టబడ్డారు. వర్షాలకు రంగు మారిన ధాన్యానికి ప్రభుత్వ ప్రకటిత కనీస మద్దతు ధర లభించే అవకాశం లేదు. ఇక్కడ కూడా ప్రభుత్వ నిబంధనలు కొనుగోలుకు ఆటంకంగా వున్నాయి. రంగుమారిన ధాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో అమ్ముకొనే అవకాశం లేక, చివరకు ప్రయివేటు వ్యాపారులకు వారిచ్చిన రేటుకు అమ్ముకోవాల్సిన దుస్థితి రైతుకు రానుంది.

పంటలు నష్టపరిహారం చెల్లించాల్సిందే
రైతు సంఘం డిమాండ్



మాండూస్ తుపానుతో పంటలు నష్టపోయిన రైతులు, కౌలు రైతులకు పంట నష్ట పరిహారం చెల్లించాలని, రైతుల అప్పులను ప్రభుత్వం మాఫీ చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి డిమాండ్ చేశారు. జిల్లాలో కురిసిన వర్షాలకు జిల్లా వ్యాప్తంగా 35 మండలాల్లో పంటలు నష్టపోయినట్లు అధికారులు తేల్చారు. అయితే కేవలం యర్రగొండపాలెం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో మాత్రమే నష్టం వాటిల్లనట్లు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. క్షేత్ర స్థాయిలో నీట మునిగిన పంటను గుర్తించి, పూర్తి స్థాయిలో పరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని కోరారు.

పారిశుధ్య నిర్వహణకు సహకరించాలి

ప్రజాశక్తి-పొదిలి

పొదిలి నగర పంచాయతీలో పారిశుధ్య నిర్వహణకు ప్రజలు సహకరించాలని కమిషనర్ డానియల్ జోసఫ్ పిలుపు నిచ్చారు. ఆదివారం ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలలో భాగంగా పట్టణంలో అవగాహన ర్యాలీ జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు పారిశుధ్యం నిర్వహణలో తమకు సహకరించాలన్నారు. ప్లాస్టిక్ వినియోగంపై నిషేధం ఉన్నందున వాటిని వాడవద్దని సూచించారు. చిన్న బస్టాండ్ నుండి నగర పంచాయతీ వరకు జరిగిన ర్యాలీ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ మారుతీ రావు, పంచాయతీ సెక్రటరీ శ్రీకాంత్, ఎఎన్ఎం విజయ శానిటేషన్ సిబ్బంది మరియు నగర పంచాయతీ సిబ్బంది ఆశా వర్కర్స్ పాల్గొన్నారు.

టిడిపి నాయకులపై దాడి అమానుషం

ప్రజాశక్తి-దరిశి

మాచర్లలో టిడిపి కార్యాలయం, నాయకులపై దాడి చేయడం అమానుషమని దరిశి మాజీ ఎమ్మెల్యే నారపశెట్టి పాపారావు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆదివారం దరిశి మండల నాయకులతో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమం పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరిశి పట్టణం మరియు మండలంలో బూత్‌కమిటి ఇన్‌ఛార్జిలతో టిడిపి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాల నిర్వహణపై సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి అధికారంను అడ్డు పెట్టుకుని దాడులు చేయడం అన్యాయమన్నారు. భవిష్యత్‌లో టిడిపి అధికారంలోకి వస్తుందని తగిన మూల్యం చెల్లించు కుంటారన్నారు. ఈకార్యక్రమంలో దరిశి నగరపంచాయితీ చైర్మన్ నారపశెట్టి పిచ్చయ్య, మండలపార్టీ అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు యాదగిరి వాసు, నాయకులు రామయ్య, సంగా తిరుపతిరావు, చిన్న, గాలయ్య, శ్రీనివాసరావు, కౌన్సిలర్లు, బూత్‌కమిటి సభ్యులు, పాల్గొన్నారు.

రేపు స్వయం ఉపాధిపై అవగాహన

ప్రజాశక్తి-పొదిలి

ఉమ్మడిప్రకాశం జిల్లా విశ్వ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఖాదీ గ్రామో ద్యోగ. మహా విద్యాలయం వారిచే మరియు ఇడిపి ట్రైనింగ్ పై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు చెన్నుపల్లి శ్రీనివాసాచారి తెలిపారు. ఆదివారం స్థానిక విరాట్ నగర్ బ్రహ్మంగారి ఆలయంలో జరిగిన సంఘం కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు రేపు ఉదయం 10 గంటలకు ఒంగోలు భాగ్యగనర్ నాలుగో లైన్ 11వ అడ్డ రోడ్డులోని రిటైర్డ్ ఎంప్లాయిస్ బిల్డింగ్‌లో జరుగు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఖాదీ గ్రామోద్యోగ మహా విద్యాలయం అమరావతి డిప్యూటీ డైరెక్టర్ ఎన్ రవికుమార్, జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామీణ పరిశ్రమల మండలి జిల్లా డిప్యూటీ డైరెక్టర్ ఎన్ సత్యసాయి మణి హాజరవుతారన్నారు ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి పోన్నుపల్లి బ్రహ్మానందం, జిల్లా సహాయ కార్యదర్శి పి సుధాకర్, నాయకులు యద్దనపూడి వీరబ్రహ్మం, నిమ్మల సూర్యం, ఒంగవోలు చంద్రం, కళ్యాణ్, చుండూరిబ్రహ్మంలుపాల్గొన్నారు.

ఘనంగా సెక్షమ్ వికలాంగుల సమ్మేళనం

ప్రజాశక్తి-చీమకుర్తి

ఆదివారం స్థానిక ఎస్‌కెఆర్ బధిరుల పాఠశాలలో జిల్లా సెక్షమ్ వికలాంగుల సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో జిల్లా సెక్షమ్ అధ్యక్షుడు కందిమళ్ళ పూర్ణచంద్రరావు మాట్లాడుతూ సంస్థ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా వికలాంగుల సంక్షేమానికి పనిచేస్తుందన్నారు. ఈ సంధర్భంగా వారికి ఆర్‌టిసిలో అన్ని రకాల సర్వీసులలో రాయితీలు ఇవ్వాలని,తీర్మానం చేశారు. ఈ సంధర్భంగా వికలాంగులు రెండు కిలోమీటర్ల మేర శోభాయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలోసెక్షమ్ కార్యదర్శి సూరవరపుఅంజిరెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్ శ్రీనివాసరావు, సిహెచ్ రామాం జనేయులు, సివిఎన్‌వి ప్రసాదు, అల్లూరయ్య, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, నరసింహారావు, విద్యాసాగర్, సంధాని పాల్గొన్నారు.

విశ్రాంత విడిఒ మృతి

ప్రజాశక్తి-పొదిలి



పాచ్చా మృతదేహానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

పట్టణంలోని ఎన్‌జిఒ కాలనీ కి చెందిన విశ్రాంత విలేజ్ డెవలప్ మెంట్ ఆఫీసర్ (విడిఒ), వినియోగ దారుల రక్షణ సమితి వ్యవస్థాపక సభ్యుడు ఎస్ ఆర్ పాచ్చా (87) శనివారం రాత్రి గుండ పోటుతో మతి చెందారు. ఈ సందర్భంగా ఆదివారం పలు వురు నాయకులు ఆయన మృతదే హానికి నివాళులర్పిం చారు. కార్యక్రమంలో వినియోదారుల రక్షణ సమితి సభ్యుడు వినియోగదారుల సంఘం నాయకులు ఏజిపి ధర్నాసి రామారావు, ఖాదర్ వలి, రహిమాన్, రిటైర్డ్ అర్ఐ జిలానీ, పొదిలి తాలూకా రిటైర్డ్ పెన్షనర్ల సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఏ బాదుల్లా, ఎస్.కె మదర్ వలి సంఘం నాయకులు మూసా జానీ, ఖాదర్ వలీ, ఎస్.కె గౌస్ మోహిద్దీన్, మీరా మోహిద్దీన్ పాల్గొని పాచ్చా మతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

నిస్సహాయులకు చేయూతనివ్వాలి

ప్రజాశక్తి -శింగరాయకొండ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న జడ్జి పూర్ణిమా దేవి

నిస్సహాయులకు చేయూతనివ్వాలని కందుకూరు కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి. పూర్ణిమదేవి పిలుపునిచ్చారు. ఆదివారం శానంపూడి గ్రామానికి చెందిన ఉన్నం కార్తీక్ పుట్టినరోజు సందర్భంగా తన తల్లిదండ్రులు సాయి కష్ణ, పావనిలు సమకూర్చినటువంటి దుప్పట్లు, చిన్నారులకు పోషకాహారం స్థానిక ప్రభుత్వ పాఠశాల పక్కన గుడారాలు నిర్మించుకొని జీవనం సాగిస్తున్న సంచార జాతి కుటుంబాల వారికి న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో న్యాయమూర్తి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పూర్ణిమ దేవి మాట్లాడుతూ సంచార జీవనం కొనసాగిస్తూ పొట్ట చేత పట్టుకుని దేశంలోని వివిధ ప్రాంతాల్లో పని చేసుకుంటూ జీవితం కొనసాగించే కుటుంబాలవారిని గుర్తించి వారికి స్నేహితుని ఇవ్వటం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.అదేవిదంగా వీరికి అవసరమున్న న్యాయ పరమైన సేవలు ఉచితంగా తమ పరిధిలో కందుకూరు కోర్టు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అందిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు, ఏ. ఎస్ ఐ మొహిద్దీన్, హెడ్ కానిస్టేబుల్ షాకీర్, శ్రీహరి , అబ్దుల్ అజీమ్ పాల్గొన్నారు.

జనసేన పార్టీ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-చీమకుర్తి

స్థానిక దిన్నేపురంలో జనసేన పార్టీ కార్యాలయాన్ని జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ ప్రారంభించారు. ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ జనసేన పార్టీ కార్యాలయానికి స్వచ్ఛందంగా స్థలం ఇవ్వడంతోపాటు, కార్యాలయాన్ని నిర్మించి ఇచ్చిన తోటసుధాకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి పి కోటి,నాయకులు పల్లపుశివప్రసాదు, ఎం పణీంద్ర, బాలసుబ్రహ్మణ్యం, పసుపులేటిహరి, సురేష్‌బాబు, ఏడుకొండలు, శివాంజ నేయులు, సురేష్, కృష్ణ, సన్నీ, శ్రీరామ్, చల్లాసురేష్ పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం తిరోగమనం

- మార్కాపురం మాజీ ఎమ్మెల్యే కందుల

ప్రజాశక్తి-పొదిలి

వైసిపి దుర్మార్గ పాలనలో ఆంధ్ర రాష్ట్రం తిరోగమనంలో పయనిస్తుందని మార్కా పురం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. ఆదివారం పొదిలిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాచర్ల నియోజకవర్గంలో జరిగిన సంఘటన వైసిపి దుర్మార్గ పాలనకు అద్దం పడుతుందన్నారు. మాచర్లలో ఇదేం ఖర్మ కార్యక్రమం చేసున్న తెలుగుదేశం శ్రేణులపై ఒక పథకం ప్రకారం వైసిపి శ్రేణులు దాడి చేసినట్టు కనిపిస్తున్నదని, టిడిపి కార్యాల యాన్ని దహనం చెయ్యడమే కాకుండా పార్టీ సానుభూతిపరులపై దాడులుచేయడం దారుణమన్నారు.



హాకీలో ప్రతిభ చూపిన లక్ష్మీనారాయణ

హాకీలో గోనుగుంట విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-చీమకుర్తి

ఈనెల 11నుంచి 16 తేదీ వరకు బెంగళూరులో జరిగిన యూనివర్శిటీ నేషనల్ హాకీ టోర్నమెంటులో మండలం లోని గోనుగుంట విద్యార్థి ఎం లక్ష్మినా రాయణ ప్రతిభ కనబరిచారు. ఆదివారం గోనుగుంట హాకీ క్లబ్ కమిటి ఆధ్వర్యంలో విద్యార్థిని అభినందించారు. కార్యక్రమంలో హాకీ క్లబ్ కమిటీ అధ్యక్షుడు గుడిపూడ ప్రసాదు, నాయకులు కె కల్యాణ్,కె అంజయ్యలు పాల్గొన్నారు.

ప్రాణాలు పోతున్నా పట్టించుకోరా..!

- ఇష్టారాజ్యంగా గ్రానైట్ రాళ్ల తరలింపు
- ప్రమాదాలకు గురవుతున్న వాహనదారులు
- చోద్యం చూస్తున్నరవాణా శాఖ
- పట్టించుకోని పొలీసులు



రహదారిపై ఆపిన లారీలు

ప్రజాశక్తి -శింగరాయకొండ

నెల్లూరు జిల్లా రామాయపట్నం పోర్టుకు ప్రకాశం జిల్లా చీమకుర్తి నుంచి గ్రానైట్ రాళ్ల తరలిస్తున్న లారీల కారణంగా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని జాతీయ రహదారిపై రాకపోకలు సాగిస్తున్నారు. ఈ పాటికే కొందరి ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. గత మూడు నెలలుగా భద్రత లేకుండా జాతీయ రహదారి గ్రానైట్ రాళ్లను తరలిస్తున్నారు. అయినప్పటికీ రవాణా, పోలీసు శాఖ అధికారులు పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నారు. గ్రానైట్ రాళ్లను తరలించే వాహనాల వేగానికి అదే సమయంలో అటుగా ప్రయాణించే వాహన చోదకులు భయాందోళన చెందుతున్నారు. అతి వేగంగా వెళ్తున్న లారీల నుంచి గానైట్ రాళ్లు ఎక్కడ తమపై పడతాయోనని మరింత ఆందోళన చెందుతున్నారు. రవాణా శాఖ మామూళ్ల మత్తులో ఉందో... నిద్రమత్తులో ఉందో.. అధికార పార్టీ అండదండలతో ఉందో జాతీయ రహదారిపై చూస్తే కనిపిస్తుంది. పోలీస్ శాఖ మాత్రం గ్రానైట్ రాళ్ల రహదారిపై పడితే వారికి చెప్పడం. వాటి ద్వారా ఎవరైనా ప్రమాదాలకు గురైతే తూ తూ మంత్రం కేసులు పెట్టి సరిపెట్టుకుంటున్నారు. చీమకుర్తి నుంచి వస్తున్న ఈ లారీలు చీమకుర్తి-ఒంగోలు మధ్యలో కొంత నిదానంగానే వస్తున్నాయి. ఒంగోలు వద్ద జాతీయ రహదారి ఎక్కితే వేగం తట్టుకోలేనిదిగా ఉంది. టంగుటూరు సమీపంలో జాతీయ రహదారిపై గ్రానైట్ రాళ్ల తరలిస్తున్న లారీల కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయి. శింగరాయకొండ వద్ద శనివారం రాత్రి ఓ డ్రైవర్ వాహనాన్ని వేగంగా నడుపూ రోడ్డుపై ఉన్న ఓ బండను ఢీ కొట్టారు. అనంతరం గూడూరు నుంచి నిజాంపట్నం వెళ్తున్న ఓ కారును ఢీకొట్టాడు. అనంతరం గ్రానైట్ రాళ్లను తరలిస్తున్న లారీ నడిరోడ్డుపై బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో హఫీద్ అనే వ్యక్తిపై గ్రానైట్ రాళ్లు పడటంతో అక్కడికక్కడే మృతి చెందాడు. కొక్కిలిగడ్డ శివశంకర్, కొక్కిలిగడ్డ శరబంది రాజు అనేవారు గాయపడ్డారు. క్షతగాత్రులను ఒంగోలు సంఘమిత్ర కు తరలించారు. వారి పరిస్థితి విషయంగా ఉండటంతో ఆదివారం మెరుగైన వైద్యం కోసం గుంటూరుకు తరలించారు. చీమకుర్తి నుంచి రామాయపట్నంకు గ్రానైట్ రాళ్లను తరలించే లారీలు నంబర్ ప్లేట్లు లేకుండా వేగంగా వెళ్తున్నా అధికారులు చూస్తున్నారే తప్ప పట్టించుకోవడం లేదు. ఎవరైనా ఇతర వాహనదారుడు నంబరు ప్లేట్ లేకుండా రాకపోకలు సాగిస్తే రవాణా శాఖ అధికారులు వారిపై జరిమానాలు విధించి,కేసులు పెడుతున్నారు. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న గ్రానైట్ రాళ్ల లారీలను పట్టించుకోవడం లేదు. గ్రానైట్ రాళ్లు తరలించే లారీలకు అనుమతులు ఉన్నాయా? లేవా ? అని అడిగే అధికారి కనిపించడం లేదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రానైట్ రాళ్లు తరలిస్తున్న లారీల వేగానికి కళ్లెం వేయాలని వాహన చోదకులు, ప్రజలు కోరుతున్నారు.



శనివారం రాత్రి ప్రమాదానికి కారణమైన గ్రానైట్ లారీ



మృతదేహాన్ని పరిశీలిస్తున్న ఎస్ఐ

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి- సంతమాగులూరు

ద్విచక్ర వాహనాన్ని ట్రాలీ లారీ ఢీకొన్న ఘటనలో ఓ వ్యక్తి మృతిచెందాడు. ఈ ఘటన మండల పరిధిలోని అడ్డరోడ్డు జంక్షన్ సమీపంలో గుంటూరు, కర్నూలు రహదారిపై ఆదివారం చోటు చేసుంది. అందిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని పుట్టావారిపాలెం (అడ్డరోడ్డు) గ్రామానికి చెందిన కీనీటి అంజయ్య (53) అనే వ్యక్తి ద్విచక్ర వాహనంపై గడ్డిమోపు తీసుకొని వస్తున్నాడు. హెచ్‌పి గ్యాస్‌గూడెం సమీపంలో అడ్డ రోడ్డు నుంచి సంతమాగులూరు వైపు వెలుతున్న ట్రాలీ లారీ ఢీకొంది. దీంతో అంజయ్య అక్కడికక్కడే మతి చెందాడు. అంజయ్య స్వగ్రామం పల్నాడు జిల్లా, రొంపిచర్ల మండలం, ఆరేపల్లి ముప్పాళ్ళ. అయితే అంజయ్య 30 సంవత్సరాల క్రితం పుట్టావారిపాలెం గ్రామానికి చెందిన ఎల్లమందమ్మను వివాహం చేసుకొని ఇక్కడే ఉంటూ వ్యవసాయ కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అంజయ్యకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఘటనా స్థలాన్ని ఎస్ఐ నాగ శివారెడ్డి పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-మద్దిపాడు

ఆగిఉన్న లారీని ద్విచక్రవాహనం ఢీకొన్న ఘటనలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన వెల్లంపల్లిలోని తాళ్లూరు రోడ్డులోనున్న బాబా వాటర్ ప్లాంటు వద్ద ఆదివారం చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం... అద్దంకి మండలం ధేవునుకొండ గ్రామానికి చెందిన అంకారావు, సురేంద్ర బైకుపై ఒంగోలు ఓ వివాహ వేడుకకు హాజరై తిగిరి వస్తున్నారు. ఈ క్రమంలో ఘటన స్థలం వద్దకు వచ్చే సరికి ఆగిఉన్న లారీని ఢీకొన్నారు. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలులోని ఓ ప్రయివేటు వైద్యశాలకు తరలించారు.

రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి-కొండపి

తుఫాన్ కారణంగా పంటలు నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్. నారాయణ డిమాండ్ చేశారు. స్థానిక కార్యాలయంలో కొండపి నియోజకవర్గ సిపిఐ కార్యకర్తలతో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొండపి నియోజకవర్గంలోని రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కె.వీరారెడ్డి, మండల కార్యదర్శి లక్ష్మి, నాయకులు పాల్గొన్నారు.

నీటి గుండంలో పడి విద్యార్థి మృతి

ప్రజాశక్తి-సిఎస్‌పురం

మండల పరిధిలోని భైరవకోన అటవీ ప్రాంతంలోని నీటిగుండలో పడి ఓ విద్యార్థి మతి చెందాడు. ఈ ఘటన ఆదివారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లా కలిగిరి మండంలం పెదపాడు గ్రామానికి చెందిన ఆజాద్(15) అనే యువకుడు మృతిచెందాడు. మృతుడు తన స్నేహితులతో కలిసి భైరవకోన వచ్చాడు కొండ పైన ఉన్న గుండాలలో ఈత కొట్టేందుకు వెళ్లాడు. అనంతరం నీటి గుండంలో దూకాడు. ఈత రాకపోవడంతో గుండంలో మునిగిపోయి మతిచెందాడు. మతుడి తల్లిదండ్రులు కలిగిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. మతుడు ఆజాద్ తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

ఆరని పొలాలు .. ఉరకెత్తుతున్న వైట్ బర్లీ

ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-పర్చూరు

తుఫాను కారణంగా ఎడతెరపి లేకుండా కురిసిన వర్షాలు రైతుల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఖరీఫ్‌లో అధిక వర్షాల కారణంగా ఆశించిన స్థాయిలో రైతులు పంటలు సాగు చేయలేదు. రబీలో మొక్కజొన్న, మిరప, శనగ, పొగాకు పంటలు సాగు చేశారు. పంటలు ఆశాజనకంగా ఉన్న దశలో తుఫాన్ కారణంగా కురిసిన వర్షాలు రైతుల ఆశలపై నీళ్లు చల్లాయి. వర్షం కారణంగా నేలలో తేమశాతం ఎక్కువ కావడంగో వైట్‌బర్లీ పొగాకు మొక్కలు ఉరకలెత్తుతున్నాయి. గతేడాది వైట్ బర్లీ పొగాకు ధర ఆశాజనకంగా ఉండటంతో రైతులు ఈ ఏడాది పెద్దఎత్తున్న సాగు చేశారు. పంట సాగుకు ఎకరానికి రూ. 8 వేల వరకు ఖర్చు చేశారు. ఈ ప్రాంతంలో సుమారు 12,500 ఎకరాల్లో వైట్ బర్లీ సాగు చేశారు. భూమిలో అధిక తేమ శాతం కారణంగా మొక్కలు ఉరకలెత్తుతుండంతో ఏమి చేయాలలో పాలు పోక రైతులు ఆవేదన చెందుతున్నారు.



అధిక తేమ కారణంగా ఉరకెత్తున్న వైట్ బర్లీ పొగాకు



మృతిచెందిన సునీత

విద్యుత్ తీగ తెగిపడి మహిళ మృతి

ప్రజాశక్తి-త్రిపురాంతకం

విద్యుత్ తీగ తెగి పడిన ఘటనలో ఓ మహిళ మృతిచెందగా, మరో మహిళలకు గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని వెల్లంపల్లి గ్రామంలో ఆదివారం చోటు చేసుకుంది. పుట్టింటికి వెళ్ళిన బంక సునీత (30), తన తల్లి యోహానమ్మతో కలిసి దస్తులు ఉతుకుటకు దిబ్బగిరి వాగు వద్దకు వెళ్లారు. వారు అక్కడ దుస్తులు ఉతుకున్న సమయంలో విద్యుత్ తీగ తెగి సునీతపై పడటంతో ఆమె అక్కడికక్కడే మతి చెందింది. ఆమె తల్లికి స్వల్ప గాయాలయ్యాయి. సునీతకు భర్త, ముగ్గురు పిల్లలు ఉన్నారు.

జిల్లా మహాసభలు విజయవంతం : సిఐటియు

సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్ష ప్రధాన కారదర్శులుగా మణిలాల్, మజుందర్

ప్రజాశక్తి-చీరాల

సిఐటియు జిల్లా ప్రథమ మహాసభలు విజయవంతంగా ముగిసినట్లు సిఐటియు బాపట్ల జిల్లా నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా మణిలాల్, మజుందర్ తెలిపారు. సిఐటియు జిల్లా నూతన కమిటీని 31 మందితో ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా సిహెచ్. మణిలాల్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా సిహెచ్.మజుందర్ ఎన్నికయ్యారు. కోశాధికారిగా బి.తిరుమలరెడ్డి, జిల్లా ఆఫీస్ బేరర్స్‌గా సిహెచ్.గంగయ్య, ఎంసిహెచ్. వీరాంజనేయులు, పి.రేఖ ఎలిజబెత్, కె.వసంత రావు, జి.సుధాకర్, జి.ప్రతాప్, ఎం.వెంకటేశ్వర్లమ్మ, కె.లక్ష్మి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కార్మికులు సమస్యలపై 25 మండలాల్లో సిఐటియు ఆధ్వర్యంలో చర్చలు జరిపి, జిల్లాలో కార్మికులు సమస్యలపై పలు తీర్మానాలను ఆమోదించినట్లు తెలిపారు. నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలోని కార్మికుల కోసం జిల్లా కేంద్రం బాపట్లలో ఇఎస్‌ఐ హస్పటల్‌ను ఏర్పాటు చేయాలని, స్పిన్నింగ్, గ్రానైట్ పరిశ్రమలు మూతపడటం వల్ల జిల్లాలో పెద్ద సంఖ్యలో కార్మికులు ఉపాధి కోల్పోకుండా భద్రత కల్పించాలని, పెరుగుతున్న ధరలో భాగంగా కార్మికులందరికీ కనీసవేతనం రూ. 26,000 అమలు చేయాలని, వివిధ ప్రభుత్వ స్కీమ్‌ల్లో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్, పెన్షను చేయాలని, కాంట్రాక్టు,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు అరికట్టాలని, శ్రామిక మహిళలకు పని ప్రదేశాల్లో రక్షణ కల్పించాలని, అసంఘటిత రంగంలో పనిచేస్తున్న ముఠా, భవన నిర్మాణం, ఆటో ఇతర కార్మికులకే భద్రత కల్పించాలనే తదితర తీర్మానాలను మహాసభల్లో ఆమోదించారు. మహాసభలో జిల్లాలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు, సిఐటియు చీరాల పట్టణ అధ్యక్షుడు ఎన్.బాబూరావు, వివిధ ఉద్యోగ,ప్రజా సంఘాలు నాయకులు పాల్గొన్నారు.



సిహెచ్.మణిలాల్



సిహెచ్.మజుందర్



అవార్డు అందుకుంటున్న హోంగార్డు శ్రీను

చీరాల అగ్నిమాపక కేంద్రం హోంగార్డుకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి-చీరాల

రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పరుగుపందెం పోటీల్లో చీరాల అగ్నిమాపక శాఖలో పనిచేస్తున్న హోంగార్డ పనిచేస్తున్న పి.శ్రీను ప్రథమ స్థానంలో నిలిచాడు. విజయవాడలో ఇటీవల 15వ ఫైర్ సర్వీస్ స్పోర్ట్ మీట్ నిర్వహించారు. అందులో భాగంగా నిర్వహించిన 5 వేల మీటర్ల పరుగుపందెం విభాగంలో బాపట్ల జిల్లా చినగంజాం మండలం మూలగానివారి పాలెనికి చెందిన హోంగార్డు పి.శ్రీను ప్రథమ స్థానంలో నిలిచాడు. డైరెక్టర్ జనరల్ ఆఫ్ సర్వీసెస్ ఎన్. సంజయ్ చేతులమీదుగా హోంగార్డుకు జ్ఞాపిక, ప్రశంసా పత్రం అందజేశారు. రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీనును జిల్లా డిఎఫ్ఓ మాధవనాయుడు, చీరాల అగ్నిమాపక శాఖ కార్యాలయ ఎడిఎఫ్ఒ వి. రామకష్ణ, అగ్నిమాపక కేంద్రం సిబ్బంది ఆదివారం అభినందించారు.

టిటిడి బోర్డు కమిటీ మెంబర్‌గా "దాసరి"


ప్రజాశక్తి-చెరుకుపల్లి



తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు కమిటీ మెంబర్‌గా సినీ నిర్మాత దాసరి కిరణ్ కుమార్‌ను నియమించడం పట్ల చిరంజీవి ఫ్యాన్స్ అధ్యక్షుడు కొత్త నాంచారయ్య హర్షం వ్యక్తం చేశాడు. రాజకీయ నాయకుడిగా, సినీ నిర్మాతగా, చిరు ఫ్యాన్స్ అసోసియేషన్ నాయకుడిగా పలు సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దాసరి కిరణ్ కుమార్‌ను టిటిడి బోర్డు మెంబర్‌గా నియమించడం అభినందనీ యమని ఆయన పేర్కొన్నారు.

యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

సంతమాగులూరు: సంతమాగులూరులోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ మండల సర్వసభ్య సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా వి.రవికుమార్, ప్రధాన కార్యదర్శిగా వై.పోతురాజు, గౌరవాధ్యక్షుడి గా పరిమి కోటేశ్వరరావు, సహాధ్యక్షుడుగా ఎం. హరిబాబు, సహాధ్యక్షురాలిగా షేక్ బషీర, కోశాధికారిగా వి.బాలాజీశ్వరరావు ఏకగ్రీ వంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి అడుగుల శ్రీనివాస రావు పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా పి.రామాంజ నేయులు, ఎన్నికల పరిశీలకులుగా కె. రవిబాబు వ్యవహరించారు.



స్థలాన్ని పరిశీలిస్తున్న రామనాథంబాబు

కల్యాణ మండపానికి స్థల పరిశీలన

ప్రజాశక్తి-పర్చూరు

మండలపరిధిఓని నూతలపాడు గ్రామంలో తిరుమల తిరుపతి దేవస్థానం సహకారంతో కళ్యాణ మండపం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించారు. ఆ స్థలాన్ని వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి రావి రామనాథంబాబు ఆదివారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుర్రి బాపిరెడ్డి, యద్దనపూడి హరిప్రసాద్, శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాచర్ల విధ్వంసకాండకు

పోలీసులదే బాధ్యత : నరేంద్ర వర్మ

ప్రజాశక్తి - బాపట్ల జిల్లా



మాచర్లలో టిడిపి నాయ కులు, కార్యాల యంపై జరిగిన విధ్వంస కాండ ఘటనకు పోలీసులే బాధ్యత వహించాలని టిడిపి బాపట్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి వేగేశన నరేంద్ర వర్మ డిమాండ్ చేశారు. మాచర్ల నియోజక వర్గంలో టిడిపి ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్ర మంలో భాగంగా ఇంటింటికి వెళ్తున్న టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి జూలకంటి బ్రహ్మారెడ్డిపై వైసిపి రౌడీమూకలు దాడి చేసినట్లు తెలిపారు. అధికారానికి తల్గొగ్గి పోలీసులు బ్రహ్మారెడ్డిపైనే కేసు నమోదు చేయడం విడ్డూరమన్నారు. బ్రహ్మారెడ్డి ఇంటిపై, టిడిపి కార్యాలయం మీద బహిరంగంగా దాడులు, మారణా యుధాలతో వైసిపి రౌడీలు తెగబడి దాడి చేస్తే పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిం చారు. మాచర్ల నియోజకవర్గం లోనే దాదాపు 16 మంది టిడిపి బీసీ నాయ కులను హతమార్చి నట్లు తెలిపారు. అయిన పుటికీ ఇంతవరకు ఎవరిపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారం శాశ్వతం కాదని వ్యవస్థలే శాశ్వతమన్న విషయాన్ని పోలీసులు గుర్తుంచు కోవాలన్నారు. రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించి శాంతి భద్రతలు కాపాడాల్సిన బాధ్యత పోలీసులదేనని ఆయన తెలిపారు. ప్రజలలో వైసిపికి ఆదరణ తగ్గిపోయినట్లు తెలిపారు. అందులో భాగంగా దాడులు, రౌడీయిజం తో ప్రతిపక్ష పార్టీలను భయపెట్టాలని చూస్తున్నారని, ఇలాంటి బెదిరింపులు, దాడులకు టిడిపి కార్యకర్తలు భయపడే ప్రస్తకే లేదని తెలిపారు.

శతకాలు నీతి ప్రబోధకాలు

ప్రజాశక్తి- అద్దంకి

శతకాలు నీతి ప్రబోధకాలు అని, అందులో వేమన పద్యాలు జీవన సత్యాలు అని, శతకపద్యాలు అన్నియూ తెలుగు తల్లికి సహదయ నైవేద్యాలు అని పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి తెలిపారు. స్థానిక రామసుశీల నిలయంలో సజనసాహిత్య సభ ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా లక్కరాజు శ్రీనివాసరావు సభాహ్వానం చేశారు. శతకపద్యవైభవం అనే శీర్షిక పై లక్కరాజు సాంబశివరావు సోదాహరణంగా మాట్లాడారు. శతక ప్రక్రియ శతాబ్దాల తరబడి కొనసాగుతూ వస్తుందని తెలిపారు. శతక పద్యాలు నీతి, నిజాయితీ,నైతిక విలువలు,ఏది మంచి,ఏది చెడు అనే విషయాలను గురించి బోధిస్తాయని తెలిపారు. జీవితానికి మార్గదర్శనం చేస్తాయన్నారు. విద్యార్థులకు చిన్న



సభలో మాట్లాడుతున్న వక్తలు

పృటి నుంచే శతకపద్యాలు నేర్పించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పద్యాలు చదవడం వల్ల భాషపై పటుత్వం దొరుతుందన్నారు. అదేవిధంగా భాష పట్ల అభిమానం పెరుగు తుందని వక్తలు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ యు. దేవపాలన, చుండూరి మురళీ సుధాకరరావు, లక్కరాజు చంద్రశేఖర్, ఆర్‌వి. రాఘవరావు, చెన్నుపాటి రామాంజనేయులు, మస్తాన్, ఎం.రాధాకష్ణ మూర్తి, అన్నమనేని వెంకటరావు, ఎం.ప్రసాదు, కె.నాగయ్య, కె.శ్రీనివాసరావు, ధేనువకొండ సుబ్బారావు, అంగలకుర్తి ప్రసాద్ పాల్గొన్నారు.

షాదీఖానాలో న్యాయ విజ్ఞాన సదస్సు

అద్దంకి : మైనారిటీ దినోత్సవ సందర్భంగా పట్టణంలోని షాదీ ఖానాలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్యక్రమానికి బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నాదెండ్ల హరిబాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి.బాబు నాయక్ మాట్లాడుతూ ఉచిత న్యాయ సహాయం అవసరమైన వారు మండల న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవ చ్చున్నన్నారు. పిల్లలను బాగా చదివించా లన్నారు. చిన్న వయసులోనే వివాహాలు జరిపించరాదన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఎస్‌కెఎం. రఫీ,సలీం, షేక్ జబ్బార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి బాబు నాయక్

రాష్ట్రంలో వైసిపి అరాచకం

- మాచర్లలో పోలీసుల కనుసన్నల్లోనే విధ్వంసకాండ
- వైసిపి తగిన మూల్యం చెల్లించకోక తప్పదు
- టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు,ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు

ప్రజాశక్తి - మార్టూరు రూరల్



పోలీసుల కనుసన్నల్లోనే మాచర్లలో వైసిపి నాయకుల విధ్వంస కాండకు పాల్పడినట్లు టిడిపి బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ధ్వజమెత్తారు. ఈ మేరకు మీడియాకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. వైసిపి పాలకులు రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మారుస్తున్నారని ఆరోపించారు. జగన్ పాలనలో రాష్ట్రంలో కొనసాగుతున్న అరాచకాలు, విద్వేషాలు, విధ్వంసాలు, కూల్చివేతలతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. మాచర్లలో టిడిపి నాయకుడు బ్రహ్మారెడ్డికి వస్తున్న ఆదరణ చూసి వైసిపి నేతలు ఓర్వలేక పోతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో దాడులు కొనసాగుతున్నాయని అనడానికి మాచర్లలో జరిగిన ఘటన నిదర్శనమని తెలిపారు. ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని టిడిపి ఇన్ ఛార్జి బ్రహ్మారెడ్డి నేతృత్వంలో కార్యకర్తలు ప్రశాంతంగా నిర్వహిస్తున్న క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ కిషోర్ ఆధ్వర్యంలో పిన్నెల్లి రామకష్ణారెడ్డికి చెందిన వందలాది మంది రౌడీమూకలు టిడిపి నేత బ్రహ్మారెడ్డి, టిడిపి కార్య కర్తలపై దాడి చేస్తుంటే పోలీస్‌లు ఎలాంటి చర్యలూ తీసుకోకుండా ప్రేక్షక పాత్ర పోషించడం దారుణమన్నారు. పోలీసుల సమక్షంలోనే వైసిపి రౌడీ మూకలు టిడిపి కార్యాలయం, బ్రహ్మారెడ్డి ఇంటిపై పెట్రోల్ పోసి తగులబెడుతుంటే పోలీసులు ఏం చేస్తున్నారని ఏలూరి ప్రశ్నించారు. డిజిపి, ఇతర పోలీసు అధికారు లంతా గుంటూరులో ఉండగానే వైసిపి మూకలు యథేచ్ఛగా ప్రతిపక్ష నేతలపై హత్యా యత్నం, భౌతికదాడులు, వాహనాలు, ఇళ్ల లక్ష్యంగా చేసుకొని ఈ అరాచకానికి పాల్పడినట్లు తెలిపారు. తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్‌లో ఇంటిలి జెన్స్ చీఫ్ సీతా రామాంజనేయులు పర్యవేక్షణ లోనే విధ్వంస కాండ కొనసాగించడం ప్రభుత్వ పతనానికి నాంది అని ఏలూరి ధ్వజమెత్తారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా 40 మంది టిడిపి నాయకులు, కార్యకర్తలను హత మార్చినట్లు తెలిపారు. ఒక్క పల్నాడులోనే 13 మంది టిడిపి కార్యకర్తలను పొట్టన పెట్టుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ పూర్తిగా వైఫల్యం చెందిందనడానికి నేషనల్ క్రైమ్ బ్యూరో రికార్డ్స్ (ఎన్‌సిఆర్‌బి) ప్రకారం హత్యలు, అత్యాచారాలు, దాడుల్లో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలబ డటం నిదర్శనమని తెలిపారు. రాష్ట్రంలో ప్రభుత్వ జోక్యంతో టిడిపి శ్రేణులపై కొనసాగుతున్న అరాచకపు దాడులపై కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని ఏలూరి డిమాండ్ చేశారు.

ఉద్యోగ, కార్మికులపై కేంద్రం ఉక్కుపాదం

సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు జివి కొండారెడ్డి

ఉత్సాహంగా సిఐటియు నగర మహాసభలు

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఉద్యోగ, కార్మికులు ఉక్కుపాదం మోపుతుందని సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షులు జివి కొండారెడ్డి విమర్శించారు. స్థానిక ఎల్‌జిబి భవనంలో సిఐటియు ఒంగోలు నగర 12వ మహాసభలు ఆదివారం జరిగాయి. మహాసభల సూచికగా జెండాను సిఐటియు నగర అధ్యక్షులు దామా శ్రీనివాసులు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభకు అధ్యక్ష వర్గంగా జివి సుజాత ఎమ్‌డి యాసిన్, దామా శ్రీనివాసులు వ్యవహరించారు . ఈ సందర్భంగా సిఐటియు జిల్లా మాజీ అధ్యక్షుడు జివి కొండారెడ్డి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర కార్మిక సంఘాలు ఐక్య పిలుపులో భాగంగానే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలు జరిగాయన్నారు. రానున్న రోజుల్లో హక్కుల కోసం, కార్పొరేట్ సంస్థలకు వ్యతిరేకంగా పోరాటానికి సిద్ధం కావాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో వైఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఎం జగన్‌మోహన్ రెడ్డి కార్మిక వర్గం, ఉద్యోగులపై నిరంతరం పోలీసులతో నిర్బంధాన్ని ప్రయోగిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ, కార్మిక చట్టాలు సవరణలు చట్టసభలో చర్చ జరుగుతుంటే వైసిపి ఎంపిలు ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ గత మహాసభ నుండి ఒంగోలు నగరంలో స్థానిక యూనియన్‌లో రాష్ట్ర రంగాల్లో ఒక మిలిటెంట్ ఉద్యమాలు నడిపామన్నారు. ఈ కార్యక్రమంలో పౌర సంఘాల సమాఖ్య ఒంగోలు నగర కార్యదర్శి జి రమేష్, సిఐటియు నగర ఉపాధ్యక్షులు శ్రీరామ్ శ్రీనివాసరావు ఎస్‌డి హుస్సేన్ ,సహాయ కార్యదర్శి కొర్నెపాటి శ్రీనివాసరావు పి సుబ్బారావు, కె.వి సుబ్బమ్మ, యు రత్నకుమారి, సిహెచ్ చిరంజీవి నగర కమిటీ నాయకులు ఆర్ పేరయ్య ఎం.లక్ష్మీనారాయణ ఎస్‌కె మీరావలి వెంకటేశ్వర్లు, ప్రతినిధులు పాల్గొన్నారు



ఒంగోలు ఎల్‌బిజి భవన్‌లో మాట్లాడుతున్న జివి కొండారెడ్డి



చీమకుర్తిలో మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి శ్రీనివాసరావు

చీమకుర్తి : ఆదివారం స్థానిక దాచూరిరామిరెడ్డి భవనంలో సిఐటియు మండల మహాసభలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చీకటిశ్రీనివాసరావు పాల్గొని మాట్లాడారు. సభకు బి వీరాంజనేయులు, ఇట్టానాగయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో చీకటి శ్రీనివాసరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలు రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. యాజమాన్యాలకు అనుకూలంగా మార్చిందని విమర్శించారు. సిఐటియు జిల్లా కార్యదర్శి కాలంసుబ్బారావు మాట్లాడుతూ కార్మిక ఉద్యమంపై పలు సూచనలు చేశారు. సంఘం మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టారు. సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బివీరాంజనేయులు, పల్లాపల్లిఆంజనేయులు సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులుగా బి వీరాంజనేయులు, పల్లాపల్లి ఆంజనేయులును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపా ధ్యక్షులుగా పి వెంకటరావు, ఏ నాగమణి, సహాయ కార్య దర్శులుగా ఈ నాగయ్య, బొడ్డుఓబులేషు, టిశ్రీను, కమిటి సభ్యులుగా ఎన్‌శ్రీను, ఏయోహాన్, జి అప్పలనాయుడు, అభి, ప్రభుదాసు, ఆర్ ఆంజనేయరెడ్డిలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మున్సిపల్,ఆశ, వివిధ రంగాల కార్మికులు పాల్గొన్నారు.



దొనకొండలో ఎన్నికైన నూతన కమిటీ స భ్యులు

కనిగిరి : కనిగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఆదివారం సిఐటియు కనిగిరి మండల 9వ మహాసభ చెన్నమ్మ అధ్యక్షతన జరిగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి జి శ్రీనివాసులు సిఐటియు పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సిఐటియు జిల్లా కార్యదర్శులు జి శ్రీనివాసులు, పిసి కేశవరావులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక,కర్షక,ఉద్యోగ,ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తూందని విమర్శించారు.సమస్యల పరిష్కారం జెవివి నాయకులు వి మాలకొండారెడ్డి సభనుద్దేశించి మాట్లాడారు. సిఐటియు నాయకులు సీత, ఎస్‌కె ఖాదర్‌వలి, ఎస్‌కె ఖాశీంవలి, ఎస్‌డి పీరావలి, మాలకొండయ్య, సత్యవతి, ప్రసన్న పాల్గొన్నారు. **దొనకొండ:** స్థానిక వివేకానంద పాఠశాలలో సివిల్ సప్లయి ముఠా నాయకుడు గుడిమెట్ల ఆదాము అధ్యక్షతన సిఐటియు మండల 2వ మహాసభ జరిగింది. ఈ సభను ప్రారంభిస్తూ సిఐటియు దరిశి నియోజకవర్గ కార్యదర్శి తాండవ రంగారావు మాట్లాడారు. కార్మికులు పోరాడి 44 చట్టాలను తీసుకు వస్తే మోడి ప్రభుత్వం యజమానులకు అనుకూలంగా కార్మికులకు వ్యతిరేకంగా 4 లేబర్ కోడ్‌లను తెచ్చిందన్నారు.అనంతరం రంగారావు పర్యవేక్షణలో సీఐటీయు మండల నూతన కమిటీ ఎన్నిక జరిగింది. అధ్యక్షులు గుడిమెట్ల ఆదాము, కార్యదర్శి చిరుపల్లి అంజయ్య, కోశాధికారి యం.ఎమేలమ్మ, కమిటీ సభ్యులు కొండా దాసు, రాయన కోటేశ్వరరావు, ఆర్.నరసింహారావు, మువ్వా వెంకట్రావు, పి.లూకయ్య, ఏగయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు కర్నా హనుమయ్య, కుందుర్తి అనిల్, రామయ్య, శ్రీకాంత్, ఆశా, తదితర రంగాల కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. **పామూరు:** ఆదివారం సిఐటియు 7వ మండల మహాసభ ప్రభుత్వ జూనియర్ కాలేజీ నందు షేక్ మస్తాన్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు రాఘవమ్మ మాట్లాడుతూ అన్ని సంఘాల కార్మికులు కలిసికట్టుగా ఐక్యంగా ఉంటే దేనినైనా సాధించుకోగలమన్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సయ్యద్ హనీఫ్ మాట్లాడుతూ కార్మికుల పక్షాన నికరంగా నిలబడి పోరాడేదే సిఐటియు సంఘం అన్నారు. ఈ మూడు సంవత్సరాల కాలంలో జరిగిన కార్యకలాపాల రిపోర్టులను కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. ఈ మహాసభకు ముందుకు సిఐటియు జెండాను సీనియర్ నాయకులు షేక్ అల్లాబక్షు ఆవిష్కరించారు. కార్మిక పోరాటాలకు మద్దతుగా నిరంతరం ఉంటామని ఐద్వా మండల అధ్యక్షురాలు భానుమతి, వ్యవసాయకార్మిక సంఘం నాయకులు వీరనారాయణ, జెవివి నాయకులు శంకర్, అవాజ్ నాయకులు గౌస్‌బాష, రైతు సంఘం నాయకులు కాశింసాహెబ్, మహదేవయ్య, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న బోజనం, స్వీపర్లు, రెవిన్యూ సహాయకులు, ఆర్‌డి పోస్టర్, బజారు ముఠా కార్మికులు పాల్గొన్నారు.

సంతనూతలపాడు రూరల్: స్థానిక సుందరయ్య భవనంలో ఆదివారం జరిగిన సిఐటియు 7వ మండల మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి కల్పన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహాసభకు సిఐటియు మండల నాయకులు తుళ్లూరి సుబ్బారావు అధ్యక్షత వహించారు.అనంతరం సిఐటియు నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మహాసభలో సిఐటియు జిల్లా కార్యదర్శి బంకా సుబ్బారావు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు నెరుసుల వెంకటేశ్వర్లు ఐద్వా మండల కార్యదర్శి నెరుసుల మాలతి జెవివి జిల్లా నాయకులు కోదాటి కోటేశ్వరరావు, సిఐటియు నాయకులు పి శ్రీమన్నారాయణ ఎస్ కే నాగూర్ ఏ భగత్ సింగ్ ఎస్ రమణారెడ్డి పాల్గొన్నారు. సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులుగా చంద్రశేఖర్ మస్తాన్, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులుగా కరిచేటి చంద్రశేఖర్ ఎస్ కే మస్తాన్‌లను ఎన్నుకున్నారు. **మార్కాపురం:** మార్కాపురం పట్టణంలోని ఎన్‌జిఒ హోమ్స్‌లో ఈ నెల 20వ తేదీన సిఐటియు 11వ మహాసభలు జరుగుతున్నాయని, ఈ మహాసభలో కార్మికులు, అసంఘటితరంగ కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కార్యదర్శి పి.రూబెన్ విజ్ఞప్తి చేశారు. ఆదివారం స్థానిక సిఐటియు కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు కె.సుబ్బరాయుడు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ మహాసభలో నూతన కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు ఈ మహాసభలు జయప్రదం అయ్యేందుకు అందరూ సహకరించాలన్నారు. ఈ సమావేశంలో కొండయ్య, తటవర్తి గురునాథం, రామిరెడ్డి, నాగిరెడ్డి పాల్గొన్నారు. **గిద్దలూరు రూరల్ :** గిద్దలూరు సిఐటియు 7వ మండల మహాసభలు ఆదివారం గిద్దలూరు పట్టణంలో ఉత్సాహభరితంగా జరిగాయి. వివిధ కార్మిక సంఘాల ప్రతినిధులు, కార్మికులు పాల్గొన్నారు. ఆర్‌టిసి బస్టాండ్ నుంచి జిల్లా పరిషత్ బాయ్స్ హైస్కూల్ వరకు వందలాది మంది కార్మికులతో ర్యాలీ నిర్వహించారు. జడ్‌పి బాలుర హైస్కూల్ నందు మొదటగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎం.రమేష్ జెండాను ఆవిష్కరించారు. రిటైర్డ్ ఎంఇఒ, మాజీ సిఐటియు నాయకులు సూరా అంకిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరము కార్మిక సంఘం నాయకులు ఎస్.లక్ష్మీదేవి, బి.నరసింహులు, ఎం.మురళి, జి.పద్మ, నూర్ భాషాసంఘం నియోజకవర్గ అధ్యక్షులు దూదేకుల హజరత్‌ల అధ్యక్షతన మహాసభ జరిగింది. ఈ మహాసభలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం.రమేష్ పాల్గొని మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. హజరత్ మాట్లాడుతూ రాబోయే రోజులలో యువతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.ఆవులయ్య మాట్లాడుతూ భవిష్యత్తులో స్కీం వర్కర్లు తమ సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు చేయాల్సి వస్తుందన్నారు. అనంతరం 25 మంది కార్మికులతో సిఐటియు గిద్దలూరు మండల సమన్వయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



పామూరులో మాట్లాడుతున్న రాఘవమ్మ



కనిగిరిలో మాట్లాడుతున్న జి శ్రీనివాసరావు


సంతనూతలపాడులో మాట్లాడుతున్న పి కల్పన



మార్కాపురంలో మాట్లాడుతున్న నాయకులు


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

వైసిపికి ఓటమి ఖాయం

ప్రజాశక్తి-కొండపి

రాబోయే ఎన్నికల్లో వైసిపి ఓటమి ఖాయమని కొండపి శాసన సభ్యుడు డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి తెలిపారు. ఆదివారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల మాచర్లలో తేదేపా నాయకులు, కార్యకర్తలపై జరిగిన దాడిని ఖండించారు. ప్రతి నియోజకవర్గంలోను అధికార పార్టీ నాయకులు రౌడీల్లా వ్యవహరిస్తున్నారన్నారు. అదే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 26 జిల్లాలో అధికార పార్టీ నాయకుల మధ్య అంతర్ కలహాలు తారస్థాయికి చేరాయని చెప్పారు. అందులో భాగంగా కొండపి నియోజకవర్గంలో అధికారపార్టీ నాయకుల తీరును ఉదాహరణగా చెప్పారు. ఇప్పటికైనా తీరు మార్చుకొని భౌతిక దాడులను ఆపేయాలని అదికార పార్టీ నాయకులకు సూచించారు. చంద్రబాబునాయుడుని ప్రజలు మరల ముఖ్యమంత్రిని చూడాలని ఆశపడుతున్నారనిచెప్పారు. కార్యక్రమంలో ఒంగోలు పార్లమెంట్ ఉపాధ్యక్షులు జి.రామయ్యచౌదరి, మండల పార్టీ అద్యక్షులు బి.యలమందనాయుడు, మండల తెలుగు యువత అద్యక్షులు ఖాలేషా, రాష్ట్ర బిసి సెల్ నాయకులు బి.నారాయణ స్వామి, కొండపి నాయకులు బూదవాడి సోమయ్య, దామా మురళి తదితరులు పాల్గొన్నారు.


బాలినేనికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవికుమార్‌రెడ్డి

బాలినేనిని కలిసిన సామంతుల

ప్రజాశక్తి -శింగరాయకొండ

మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులురెడ్డిని ఆదివారం శింగరాయకొండ వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి కలిశారు. బాలినేని ఇటీవల జన్మదిన వేడుకలు హైదరాబాదులో నిర్వహించుకున్నారు. ఈసందర్భంగా బాలినేని శ్రీనివాసులురెడ్డిని ఆదివారం ఒంగోలుకు రావడంతో వైస్ ఎంపిపి సామంతుల రవికుమార్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కొద్దిసేపు కొండపి నియోజకవర్గం గురించి ఇద్దరూ చర్చించుకున్నారు.

క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పొదిలి

డిసెంబర్ 21 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి జన్మదినం సందర్భంగా పొదిలి పట్టణంలో వైసిపి ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్లను మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి ఆదివారం లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజి గ్రౌండ్‌లో పొదిలి, కొనకనమిట్ల మండలాల పరిధిలోని సుమారు యువ క్రీడాకారులు పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు శ్రీనివాసరెడ్డి, గోలమారి చెన్నారెడ్డి, దుగ్గంపూడి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.కె నూర్జహాన్ బేగం,మ జి శ్రీను, శివాలయం మాజీ చైర్మన్ కంకణాల రమేష్, మండల మాజీ కోఆప్షన్ సభ్యులు మస్తాన్ వలి, గూడూరి వినోద్ కుమార్, పావులూరి భాను ప్రసాద్, ఆనికాళ్ల ఈశ్వర్ రెడ్డి, నగర పంచాయతీ కమిషనర్ డానియల్ జోసెఫ్, మండల ఏ ఎస్ కే మస్తాన్ వలి వైసిపి నాయకులు కార్యకర్తలు క్రికెటర్లు పాల్గొన్నారు

ఎమ్మెల్సీ ఓటుకు 190 దరఖాస్తులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం మండలం వ్యాప్తంగా తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి రెండవ విడతలో 190 మంది ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నారని అసిస్టెంట్ ఎలక్షన్ రిటర్నింగ్ అధికారి కె రవీంద్రారెడ్డి ఆదివారం తెలిపారు. ఓటు హక్కు దరఖాస్తు చేసుకున్న వారిలో ఫారం 18లో 130 మంది, ఫారం 19లో ఆన్‌లైన్‌లో 60 మంది చొప్పున మొత్తం 190 మంది నుంచి దరఖాస్తులు వచ్చాయవచ్చిన తెలిపారు. దరఖాస్తులను స్క్రూటినీ చేసి అర్హత కలిగిన దరఖాస్తుదారుల పేర్ల పూర్తి జాబితాను ఈనెల 31వ తేదీన ప్రకటిస్తామని తెలిపారు.

నేడు దోర్నాలలో సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

దోర్నాల ప్రభుత్వ జూనియర్ కాలేజీ గ్రౌండ్ నందు దోర్నాల మండల సమైక్య సేవకుల ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ ఏర్పాటు చేసినట్లు వైసిపి మండల కన్వీనర్ గంటా వెంకటరమణారెడ్డి తెలిపారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర పురపాలక, పట్టణాభివద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ముఖ్య ప్రసంగీకులుగా దైవజనులు జాన్ మంగా చార్యులు, మండల నాయకులు పాల్గొంటరన్నారు. ఈ కార్య క్రమంలో పాస్టర్స్ యూనియన్ అధ్యక్షులు సింగా.రాజేష్, గౌరవ అధ్యక్షులు వై ఇశ్రాయేలు, వైస్ ప్రెసిడెంట్ సింగా యేసుదానం, సెక్రటరీ బుట్టి.దిలీప్ కుమార్, జాయింట్ సెక్రటరీ సింగా సురేష్, ట్రెజరర్ కొండెపోగు డేవిడ్, అడ్వయిజర్స్ చాట్ల.గంగయ్య, పూర్ణకంటి. జేమ్స్, సింగా ఏసన్న, బి.అగస్టీన్, ప్రేమన్న, పాస్టర్స్ పాల్గొన్నారు.

టిడిపి నాయకుడు ఏసుదాసు మృతి

ప్రజాశక్తి-కొనకనమిట్ల

మండలంలోని గార్లదిన్నె మాజీ సర్పంచి భర్త, టిడిపి నాయకుడు సిరిపురపు ఏసుదాసు(58) గుండెపోటుతో ఆదివారం మతి చెందారు. మార్కాపుం మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ఏసుదాసు మత దేహాన్ని సందర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నారాయణరెడ్డి మాట్లాడుతూ ఏసుదాసు హఠాన్మరణం చెందటం బాధాకరమన్నారు. ఏసుదాస్ కుటుంబానికి టిడిపి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు. సోమవారం గార్లదిన్నెలోని గ్రామంలో ఆయన అంత్యక్రియలు నిర్వహించడం జరుగు తుందని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు పెంచికల కాశయ్య, భాషాపతినాయుడు, భీమాంజనేయులు, కుందూరు కాశిరెడ్డి, నరసింహులు, రమేష్‌బాబు, వెలుగొండ దేవస్థానం ఛైర్మన్ సానికొమ్ము తిరుపతిరెడ్డి, పొదిలి తాలూకా ప్రెస్‌క్లబ్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు వడ్డె వేణు, పిబి.నరసయ్య, పివి.కొండయ్య, బచ్చలకూరపాడు మాజీ సర్పంచ్ కోనంకి సాల్మన్ ఏసుదాసు మృతదేహానికి నివాళులర్పించారు.

సమస్యల పరిష్కారమే లక్ష్యం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - నాగులుప్పలపాడు

ప్రజాసమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకే గడపగడపకూ మనప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని స్థానిక ఎమ్మెల్యే టిజెఆర్ సుదాకర్ బాబు తెలిపారు ఆదివారం మండలంలోని ఈదుమూడి గ్రామంలో గడపగడపకూ కార్యక్రమం నిర్వహించారు ఇంటింటికీ తిరిగి సమస్యలు తెలుసుకుంటూ మూడేళ్ళలో జరిగిన అబివద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి నలమలపు అంజమ్మ ,సర్పంచ్ బోలే లక్ష్మి, వైసిపి నాయకులు కూనం పూర్ణచంద్రరావు, నలమలపు కష్ణారెడ్డి, బోలే ఆంజనేయులు, పేరాల చెన్నకేశవులు,పి శ్రీమన్నారాయణ, కూనం చినవీరయ్య, వడ్డిముక్కల శ్రీను, తదితరులు ఉన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి-మార్కాపురం

మార్కాపురం పట్టణంలోని 'ఎమ్మెస్ స్పోర్ట్స్ స్కై మార్షల్ ఆర్ట్స్' విద్యార్థులు జాతీయ స్థాయి కరాటే పోటీలకు ఎనిమిది మంది ఎంపికయ్యారు. స్కై మార్షల్ ఆర్ట్స్ 66వ ఆంధ్రప్రదేశ్ పాఠశాలల క్రీడలు రాష్ట్ర స్థాయిలో నెల్లూరులోని ఎసి సుబ్బారెడ్డి స్టేడియంలో టోర్నమెంట్ చీఫ్ ఎగ్జామినర్ ఎం.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ పోటీల్లో పాల్గొన్న ఎనిమిది మంది విద్యార్థులు జాతీయ పోటీలకు అర్హత సాధించారు. మార్కాపురంలోని ఎమ్మెస్ స్పోర్ట్స్ కరాటే స్కూల్ టోర్నమెంట్‌లో19 మంది మెడల్స్ అందుకోవడం జరిగిందని కరాటే స్కూల్ ఇన్‌స్ట్రక్టర్ తోట ప్రసాద్ తెలిపారు.

ప్రణాళికలతో మంచి ఫలితాలు

మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

చక్కటి ప్రణాళికలతో చదువులో రాణిస్తే జీవితంలో శ్రీనివాస రామానుజన్ మాదిరిగా అద్భుతాలు సృష్టించవచ్చని మార్కాపురం శాసనసభ్యుడు కుందురు నాగార్జునరెడ్డి సూచించారు. జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా శ్రీనివాస రామానుజన్ 135వ జయంతిని పురస్కరించుకుని శ్రీనివాస రామానుజన్ మేథమేటికల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాలలో డివిజన్ స్థాయి 17వ గణిత ప్రతిభా పాటవ పరీక్ష ఆదివారం నిర్వహించారు. గత 16 సంవత్సరాలుగా బాలుర ఉన్నతపాఠశాల వేదికగా అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ టాలెంట్ టెస్టులో మార్కాపురం డివిజన్‌లోని పాఠశాలల నుంచి 1600మంది పదవ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు జడ్‌పి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మునగాల చంద్రశేఖరరెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఎంతటి కష్టమైన చదువులోనైనా రాణించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతో ఉన్నతంగా రాణించవచ్చనేది గ్రహించాలన్నారు. మార్కాపురం డిఎస్‌పి డాక్టర్ ఎం.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల శక్తి సామర్థ్యాలు పెంపొందించడానికి ఇలాంటి పరీక్షలు ఎంతగానో దోహదపడతాయన్నారు. అనంతరం నిర్వహించిన పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల స్థాయిలో మొదటి బహుమతిని మార్కాపురంలోని జడ్‌పి బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి కార్తీక్, రెండవ బహుమతిని తురిమెళ్లకు చెందిన రెహానా, మూడవ బహుమతిని గజ్జలకొండ విద్యార్థి నవీన్‌లు గెలుచుకున్నారు. విజేతలుగా నిలిచిన వారికి బహుమతులు అందజేశారు.

మైనార్టీ హక్కులపై అవగాహన కలిగి ఉండాలి

అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి పూర్ణిమా దేవి



మాట్లాడుతున్న జడ్జి పి పూర్ణిమా దేవి

ప్రజాశక్తి -శింగరాయకొండ

మైనార్టీ హక్కులపై అవగాహన కలిగి ఉండాలని కందుకూరు కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి పి పూర్ణిమాదేవి అన్నారు. మైనారిటీ హక్కుల దినోత్సవం సందర్భంగా కందుకూరు కోర్టు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శింగరాయకొండ షాదీఖానాలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొన్నారు. సీనియర్ న్యాయవాది సన్నెబోయిన శ్రీనివాసులు కార్యక్రమానికి అధ్యక్షత వహించి లౌకిక ప్రజాస్వామ్య భారత దేశంలో ఏ వ్యక్తి అయినా పర మతాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసినా మరియు కరపత్రాలు పంచినా ఇండియన్ పీనల్ కోడ్ క్లాక్రింద శిక్షార్హులని వివరించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి న్యాయమూర్తి పి.పూర్ణిమాదేవి మాట్లాడుతూ చట్టం దష్టిలో అందరూ సమానులేనని, ప్రతి ఒక్కరూ చట్టానికి లోబడి జీవించాలని, భారతదేశ రాజ్యాంగపరమైన హక్కులు కాపాడటంలో గౌరవ సుప్రీంకోర్టు ఎల్లప్పుడూ ముందుంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, న్యాయ సేవా సహాయకులు పంతగాని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

వైసిపి పాలనలో అభివృద్ధి కుంటుపడింది

మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

ప్రజాశక్తి-మార్కాపురం

వైసిపి పాలనలో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని టిడిపి మార్కాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం స్థానిక మున్సిపాలిటీలోని 35వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలన అస్తవ్యస్తంగా ఉందన్నారు. ప్రజలు ఎన్నో రకాలుగా నష్టపోయారన్నారు. వచ్చే ఎన్నికల్లో వైసిపికి తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమానికి 35వ వార్డు కౌన్సిలర్ యేర్వ వెంకటనారాయణరెడ్డి అధ్యక్షత వహించగా టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, టిడిపి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, ఆ పార్టీ రాష్ట్ర నాయకులు డి.మస్తానయ్య, మాజీ జడ్‌పిటిసి కందుల రామిరెడ్డి, టిడిపి నాయకులు సయ్యద్ గఫార్, చిలకపాటి చిన్న వెంకటచెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

అడవిని ఆక్రమిస్తే చట్టప్రకారం చర్యలు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అడవిని ఆక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని యర్రగొండపాలెం డిప్యూటి రేంజర్ శ్రీనివాసులు తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ అటవీ రక్షణ మరియు వన్యప్రాణుల సంరక్షణలో భాగంగా మార్కాపురం ప్రాజెక్టు టైగర్ డిప్యూటీ డైరెక్టర్ విఘ్నేష్ అప్పావ్ ఆదేశాల మేరకు యర్రగొండపాలెం అటవీక్షేత్ర అధికారి నీలకంఠేశ్వరరెడ్డి, పుల్లలచెరువు మండలం మల్లాపాలెం జంక్షన్ నుంచి యండ్రపల్లి రస్తా యందు గల అటవీ మరియు రెవెన్యూ సరిహద్దులను అటవీశాఖ సెక్షన్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది జాయింట్ సర్వే చేసి నిర్ణయించ నున్నట్లు తెలిపారు. సరిహద్దు గ్రామ ప్రజలు అటవీ ఆక్రమణలు చేయకుండా అడవిని, వన్యప్రాణులను రక్షించుటకు సహకరించాలని కోరారు.


శంకుస్థాపన చేస్తున్న జంకె వెంకటరెడ్డి

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-మార్కాపురం

మండలంలోని వేములకోట పంచా యతీలోని వడ్డెర కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణా నికి వైసిపి జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే జంకె వెంకటరెడ్డి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ 2023లో అన్ని రహదారులు అభివృద్ధిలో ఉంటాయన్నారు. వైసిపి ప్రభుత్వంలో జరిగినంత అభివృద్ధి ఏ ప్రభుత్వ హయాంలో కూడా జరగనంతగా ఉంటుందన్నారు.

రేపు క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

ప్రజాశక్తి-పిసిపల్లి

స్థానిక హైస్కూల్ గ్రౌండ్‌లో ఈ నెల 20వ తేదిన శ్రీకోండ్రు సుదర్శనం మాస్టర్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు విఎస్‌యూత్ ఫోర్స్ సభ్యులు ఆదివారం తెలిపారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ప్రథమ బహుమతి రూ.12,116లు, ద్వితీయ బహుమతి రూ.7,116లు, తృతీయ బహుమతి రూ.5,116లు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ బహుమతులను కోండ్రు రాహుల్, కోండ్రు కళ్యాణ్, కోండ్రు యేసేబు, గజ్జ వికేక్‌లు అందజేయనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల టీములు ఈ నెల 19వ తేదీలోగా ఎంట్రీ ఫీజు రూ.400లు చెల్లించి టీమ్ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 63832 58759. 7036915137లను సంప్రదించాలన్నారు.

క్రికెట్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఆదివారం ఏబిఎం యూత్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్ పోటీలను యర్రగొండపాలెం తాలూకా ఎన్‌జిఒస్ అధ్యక్షుడు చేదూరి రవి కుమార్, జడ్‌పిటిసి చేదూరి విజయభాస్కర్, ఎస్‌ఐ జి కోటయ్యలు ప్రారంభించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని తెలిపారు. శరీర దారుఢ్యంను సైతం పెంపొంది స్తాయన్నారు. ఆరు టీములు పోటీ పడి మూడు మ్యాచ్‌లు గెలిచాయి. ఈ కార్యక్రమంలో ఎంఇవో పి ఆంజనేయులు, డాక్టర్ వైఎస్ఆర్ క్రీడా వికాస కేంద్రం అభివృద్ధి కమిటి చైర్మన్ నర్రెడ్డి వెంకటరెడ్డి, సన్నెపోగు పిలిప్, కొర్రపోలు గురవయ్య, పరిమి సామ్రాట్, చేదూరి కిశోర్ తదితరులు పాల్గొన్నారు.


ధనుర్మాస పూజలు చేస్తున్న శిద్దా దంపతులు

ధనుర్మాస వేడుకలు ప్రారంభించిన శిద్దా

ప్రజాశక్తి-చీమకుర్తి

ధనుర్మాసం సంధర్భంగా స్థానిక హరిహరక్షేత్రంలో రాష్ట్ర మాజీ మంత్రి శిద్దారాఘవరావు లక్ష్మిపద్మావతి దంపతులు, శిద్దాసుధీర్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభ మయ్యాయి. హరిహరక్షేత్రంలోని మహామండపంలో వివిధ పదార్థాలతో తయారు చేసిన వెంకటేశ్వరస్వామి రూప అలంకరణ ఆకట్టుకుంది.ఈ సంధర్భంగా శిద్దారాఘవరావు లక్ష్మిపద్మావతి దంపతులు, శిద్దాసుధీర్‌కుమార్‌లు ఆలయ సముదాయంలో విశేష పూజలు నిర్వహించారు. జ్యోతి ఎక్స్‌పోర్ట్సు సిఈఓ మావులేటి శివరామ్ దంపతులు ఉభయదాతలుగా వ్యవహరించారు. ఈ సంధర్భంగా అన్నదానం నిర్వహించారు.కార్యక్రమంలో శిద్దా వెంకటేశ్వర్లు వెంకటసుబ్బమ్మ ట్రష్టు సభ్యులు శిద్దావెంకటేశ్వరరావు, శిదా పెదబాబు, శిద్దా సాయిబాబు కుటుంబసభ్యులు పాల్గొన్నారు.


యాదవ సంఘం నూతన కమిటీ

యాదవ సంఘ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-మార్కాపురం

అఖిల భారత యాదవ మహా సంఘం మార్కాపురం నియోజకవర్గ నూతన కమిటీ ఎంపిక ఆదివారం జరిగింది. స్థానిక బిసి భవన్‌లో జరిగిన ఈ ఎంపికలో ఆ సంఘం మార్కాపురం నియోజకవర్గ అధ్యక్షుడిగా యరగొర్ల విజయ వర్ధన్ యాదవ్ నియమితులయ్యారు. ఆ సంఘం నాయకులు పిఎల్‌పి యాదవ్‌తో పాటు డివిజన్ అధ్యక్షులు ముంగమూరి పోలయ్య యాదవ్, డివిజన్ కార్యదర్శి బుర్రి వెంకటేశ్వర్లు యాదవ్, శ్రీలక్ష్మి చెన్నకేశవస్వామి దేవస్థానం ట్రస్ట్‌బోర్డు మాజీ ధర్మకర్త పిన్నిక నాగేశ్వరావు యాదవ్, మున్సిపల్ కౌన్సిలర్ నాలి కొండయ్య యాదవ్, డివిజన్ యాదవ్ యూత్ అధ్యక్షులు పొట్టేళ్ల రమణ యాదవ్, పిన్నిక శివకుమార్, బత్తుల అల్లూరయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పేదల చదువుకు అధిక ప్రాధాన్యత

మంత్రి మేరుగ నాగార్జున

ప్రజాశక్తి యద్దనపూడి

మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన డాక్టర్ కత్తి పద్మారావు అధ్యక్షత వహించారు. సభలో మంత్రి నాగార్జున మాట్లాడుతూ అంబేద్కర్ చదువు ద్వారానే ప్రపంచ గుర్తింపు పొందారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కూడా పేద ప్రజల చదువుకోసం అధిక ప్రాధ్యాత ఇస్తున్నట్లు తెలిపారు. శాసన మండలి చైర్మన్ మోషేనురాజు మాట్లాడుతూ తల్లి దండ్రులు తమ పిల్లలను బాగా చదివించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, బత్తుల అరుణ్‌రావు, కళ్యాణ్‌రావు, శామ్యూల్,అబ్రహాంలింకన్, వైసిపి పర్చూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి రావి రామనాథం బాబు, బ్రహానంద రెడ్డి, జంజనం శ్రీనివాసరావు, బి.రోశయ్య, చేతన్,బి. సుమతి, తలకాయల అశోకుడు, దేవరపల్లి బాబూరావు, కృష్ణ ప్రసాదు, మండల నాయకులు జాన్ నెహ్రూ, బెనర్జీ, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మంత్రి మేరుగ నాగార్జున

ఎమ్మెల్సీ అనంతబాబును ..

శాసనమండలి నుంచి భర్తరఫ్ చేయాలి

ప్రజాశక్తి-రేపల్లె

కారు డ్రైవర్ వీధి సుబ్రహ్మణ్యం అనే దళిత యువకుడిని కిరాతకంగా హత్య చేసి కొట్టిచంపి మృతదేహాన్ని బాధిత కుటుంబానికి డోర్ డెలివరీ చేసిన కేసులో 6 నెలల జైలు జీవితాన్ని గడిపిన ముద్దాయి అనంతబాబును ఎమ్మెల్సీ పదవి నుంచి భర్తరఫ్ చేయాలని జైభీం భారత్ పార్టీ రేపల్లె నియోజకవర్గ కన్వీనర్ దోవా రమేష్ రాంజీ డిమాండ్ చేశారు. రేపల్లెలో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో రమేష్ రాంజీ మాట్లాడారు. నిందితుడు అనంతబాబుపై కాకినాడ పోలీసులు కేసు నమోదు చేసేంత వరకూ పోరాటం చేసిన మాజీ న్యాయమూర్తి పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ అనంతబాబుకు బెయిల్ రాకుండా రాష్ట్ర హైకోర్టులో పిటీషన్ వేసి బాధిత కుటుంబం తరపున వాదనలు వినిపించి కేసును సిబిఐ విచారణకు ఆదేశించాలని కోరినట్లు తెలిపారు. తీర్పురిజర్వ్‌లో ఉందన్నారు. సుప్రీంకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసిన తర్వాత అనంతబాబుకు వైసిపి శ్రేణులు, ఎమ్మెల్యే ధనలక్ష్మి రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద స్వాగతం పలకడం సిగ్గుమాలిన చర్య అని పేర్కొన్నారు. అనంతబాబుకు శిక్ష పడే వరకూ బాధిత కుటుంబం తరపున జైభీం భారత్ పార్టీ అధినేత జడ శ్రావణ్ కుమార్ పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ బాపట్ల పార్లమెంటు నియోజకవర్గ కన్వీనర్ పెనుమాల సుబ్బారావు, నాయకులు కర్రా బాబురావు చల్లాపల్లి కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రమేష్

అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి-తర్లుపాడు

సిఎం జగన్మోహన్‌రెడ్డి సంక్షేమాన్ని, అభివద్ధిని సమాన దష్టితో చూస్తూ ముందుకు సాగుతున్నట్లు ఎమ్మెల్యే కుందరు నాగార్జునరెడ్డి తెలిపారు. మండల పరిధి లోని నాగేళ్లముడుపు గ్రామంలో వివిధ అభివద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మండల కేంద్రానికి దూరంగా ఉన్న నాగేళ్ళముడుపు గ్రామపంచాయతీకి జలజీవన్, నాడు-నేడు కార్యక్రమాల పథకాల ద్వారా రూ.13 కోట్లు నిధులు మంజూరైనట్లు తెలిపారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలు అందిస్తూ రోడ్లు, డ్రైనేజీ, ఇంటింటికీ కుళాయిలు, నాడు- నేడు పథకం ద్వారా పాఠశాలల అభివద్ధికి నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సూరెడ్డి భూలక్ష్మి రామసుబ్బారెడ్డి, జడ్‌పిటిసి వెన్నా ఇందిరా హనుమారెడ్డి, నాగమ్మ, గ్రామ సర్పంచి తిరుమల పెద్దసుబ్బమ్మ, మండల వైస్ ప్రెసిడెంట్ కందుల సుజాత, ఎలిసా, గ్రామ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాసులు, ఎంపిడిఒ ఎస్.నరసింహులు, సొసైటీ అధ్యక్షుడు సత్య నారాయణ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ మురారి వెంకటేశ్వర్లు, నాయకులు కలువా బాలగురువారెడ్డి, రామాంజనేయ రెడ్డి, సత్య నారాయణరెడ్డి, సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు డి.పెద్దమస్తాన్, మండల కోఆప్షన్ మెంబర్ షేక్ అక్బర్‌అలీ తదితరులు పాల్గొన్నారు.


శంకుస్థాపనలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి


క్రిస్మస్ కానుకలు అందుకుంటున్న చిన్నారులు

క్రిస్మస్ కానుకలు అందజేత

ప్రజాశక్తి చిన్నగంజాం

క్రిస్మస్ క్యారల్స్ లో భాగంగా చిన్నగంజాంలో ఆదివారం పాటల పోటీలు నిర్వహించారు. ఈపోటీల్లో సండే స్కూల్ చిన్నారులు బొలిమెర మేరీ మాధురి, మేడికొండ హేమీమా, విప్పర్ల హరిప్రియ, మార్పు హేమలత, వేమూరి ధరణి, రేవెళ్ళ హదస్త ప్రతిభ చూపారు. విజేతలకు ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు చప్పిడి డేవిడ్, కోశాధికారి మేడికొండ ప్రేమ్ కుమార్, ఉద్యోగుల సంఘం నాయకులు మేడికొండ ప్రభు కుమార్, గుంటూరు వినయ్ చేతులమీదుగా క్రిస్మస్ కానుకలు క్రింద మిక్సీ, సీలింగ్ ఫ్యాన్, డిన్నర్ సెట్, కుక్కర్, హీటర్, ఛార్జింగ్ లైట్, చాక్లెట్లు అందజేశారు. బహుమతులు సత్యం హై స్కూల్ డైరెక్టర్ ఎన్. హరనాథ్ బాబు, ఆయన సతీమణి నాగలక్ష్మి, డిప్యూటీ తహశీల్దారు స్రవంతి, ఎస్ఐ మార్పు చాణక్య, చినగంజాం డాక్టర్ సాతులూరి విజయభాస్కరరావు, పోలీస్ ఉద్యోగి పాదర్తి ఆనందబాబు, అమ్మ కంటి హాస్పిటల్ సిబ్బంది మేడికొండ సుభాషిని చేతుల మీదుగా విద్యార్థులు అందజేశారు. ఈ కార్యక్రమంలో క్యారల్స్ నిర్వహకుడు మేకల మేషక్ బాబు, మేకల శాంతి, క్యారల్స్ చిన్నారులు, యువతీ,యువకులు పాల్గొన్నారు.


వాటర్ ట్యాంకును బహుకరిస్తున్న నాయకులు

వాటర్ ట్యాంకు బహూకరణ

పెద్దదోర్నాల : మండల పరిధిలోని పెద్దమంతనాల గిరిజన చెంచుగూడెంలో టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్‌బాబు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానికులు మంతనలమ్మ గుడిలో నీటి సౌకర్యం లేదని ఎరిక్షన్‌బాబు దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఎరిక్షన్‌బాబు వెంటనే వాటర్ ట్యాంకును బహూకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు బట్టు సుధాకరరెడ్డి, రావిక్రింది సబ్బరత్నం, కొప్పుల సుబ్బారెడ్డి, కడిమెట్ల శ్రీనివాస్ యాదవ్, కాకర్ల శ్రీనివాస్ చౌదరి, నుసుళ్లపల్లి గోపాల్, పొందుగుల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వృద్ధులకు దుస్తులు పంపిణీ

ప్రజాశక్తి -అద్దంకి

1989-90 విద్యాసంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వవిద్యార్థుల సేవాస్ఫూర్తి కమిటీ ఆధ్వర్యంలో శింగరకొండ లోని రామమందిరం, కష్టాజీవుల సేవా సంఘం వద్ధాశ్రామాలలోని మంది వృద్ధులకు క్రిస్మన్, నూతన సంవత్సరం, మరియు సంక్రాతి పండుగలు సందర్భంగా చీరెలు, జాకెట్లు, పంచెలు, చొక్కాలు, కండువాలు పండ్లు, స్వీట్లు, రూ.50 నగదు ఆదివారం అందజేశారు ఈ సందర్భంగా కమిటీ ప్రధాన కార్యదర్శి జ్యోతి రమేష్ బాబు మాట్లాడుతూ తమ మిత్రులు కమిటీగా ఏర్పడిన 2015 నుంచి ఇప్పటివరకూ ప్రతి ఏడాది డిసెంబర్‌లో క్రమం తప్పకుండా వద్ధాశ్రమాల్లోని వద్ధులకు నూతన దస్తులు అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు దామా వెంకటేశ్వర్లు, మోహన్ వర్మ, జడా షమ్మీ కుమార్, ఇశ్రాయేలు, రామ సుబ్బారావు, మహేష్, శ్రీమన్నారాయణ, అన్వర్, శాంతి, గుల్జర్, గ్రంధి రవి, జాయింట్ సెక్రటరీ ధర్మవరపు వెంకటరావు,సభ్యులు కుందా బాలాజీ, పురుషోత్తం, గంటసాల శ్రీను, నూరుల్లా, నరహరి, నాగసూరి బుల్లిబాబు తదితరులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి కృషి : వాసుదేవ్

కొల్లూరు : గ్రామ స్థాయి నుంచి బీసీ సంక్షేమ సంఘాన్ని బలోపేతం దిశగా అడుగులు వేస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం వేమూరు నియోజకవర్గ అధ్యక్షుడు మురాల వాసుదేవ్ తెలిపారు. మండల కమిటీ ఎన్నిక కోసం చింతర్లంక ,పెదలంక గ్రామాల్లో ఆదివారం సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వేమూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మురాల వాసుదేవ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు మాట్లాడుతూ రాష్ట్రలోని బీసీలకు న్యాయం జరగాంటే కులజనగణన వెంటనే చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం యువజన అధ్యక్షుడు క్రాంతి కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగమల్లేశ్వరరావు, యువజన ఉపాధ్యక్షుడు ద్వారక శ్రీను, ఎన్‌టిఆర్ జిల్లా ప్రధాన కార్యదర్శి మేక వెంకటేశ్వర్లు, యువజన అధ్యక్షుడు పోతార్లంక రాజేష్, వేమూరు మండల అధ్యక్షుడు తోలుసూరి సాయి నిరంజన్ యాదవ్, గ్రామ సర్పంచి తోడేటి రత్నాకర్ పాల్గొన్నారు.

నూతన కమిటీలు ఇవే..

కొల్లూరు మండల గౌరవాధ్యక్షురాలి కానుమూరి శ్రీలక్ష్మి, మండల మహిళా అధ్యక్షురాలుగా కానుమూరి బ్రహ్మశ్రీ, అధ్యక్షుడిగా కొల్లూరి రవీంద్ర, గ్రామ యువజన అధ్యక్షుడిగా కొనతం అరుణ, ఉపాధ్యక్షుడిగా కారుమూరి వెంకటేశ్వరరావు, యువ జన మహిళా అధ్యక్షురాలిగా కొల్లూరు నాగ పావని. పెదలంక గ్రామ అధ్యక్షుడిగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా గుర్రం వెంకటేశ్వరమ్మ. కనుమూరి సాయి విష్ణు, యువజన అధ్యక్షుడిగా ఈపూర్, గ్రామ మహిళా అధ్యక్షురాలుగా శొంఠి అంజమ్మ., ఉపాధ్యక్షురాలుగా పోతార్లంక నాగరత్నకుమారి, యువజన అధ్యక్షుడు గా పడమట వెంకటేశ్వరరావు, సుగుణ గ్రామ మహిళా అధ్యక్షురాలుగా కనుమూరి భాగ్యలక్ష్మి, చిలు మూరు లంకగ్రామ మహిళా అధ్యక్షురాలుగా జంపాని నాంచారమ్మ. ఉపాధ్యక్షుడు జంపాని వెంకటేశ్వరరావు, యువజన అధ్యక్షుడిగా జంపాని గోపి, గౌరవాధ్యక్షుడిగా జంపాని ప్రసాద్, గ్రామ అధ్యక్షుడిగా జంపాని రమేష్. పోతార్లంక గ్రామ అధ్యక్షుడిగా కొక్కిలిగడ్డ శివాజీ, యువజన అధ్యక్షుడిగా జోగి గోపీచంద్, ఉపాధ్యక్షుడిగా పుట్టి రాము, కొల్లూరు గ్రామ అధ్యక్షుడిగా అనగాని సాంబశివరావు ఎన్నికయ్యారు. నూతన కమిటీలకు బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకర్రావు చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతలంక గ్రాస్తులు కొంగటి సాంబయ్య చాగంటి గోపయ్య, కొల్లూరు మండల పరిధిలోని లంక గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న వాసుదేవ్

వెంకట్రావు సేవలు అభినందనీయం

ప్రజాశక్తి -రేపల్లె

పెనుమూడి లూథరన్ చర్చ్ నిర్మాణానికి పునాదులు వేసిన బసవయ్య అండ్ నాగేంద్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కుటుంబ సభ్యులకు సంఘస్తులు ఘన స్వాగతం పలికారు. చర్చి నిర్మాణ పనులు పరిశీలించడానికి వచ్చిన వెంకట్రావు కుటుంబ సభ్యులను ఆదివారం సన్మానించారు. కలగా మిగిలిపోయిన పెనుమూడి లూథరన్ చర్చి నిర్మాణానికి దాదాపు రూ.30 లక్షల రూపాయలు అందించారని గ్రామస్తులు తెలిపారు. కొత్త ఆలయ నిర్మాణానికి ఆర్థిక సహకారం అందించి వెన్నుదన్నుగా వెంకట్రావు నిలిచారని గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో యలవర్తి లక్ష్మి కుమారి, నాసా శాస్త్రవేత్తలుగా స్థిరపడిన వారి కుమారై సుష్మ, అల్లుడు నినాద్, గ్రామస్తులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న మద్దిశెట్టి శ్రీధర్

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ప్రజాశక్తి-దరిశి

ఈ నెల 20న జరిగే ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ క్యాంపు కార్యాలయం వద్ద వివాహ రిసెప్షన్ వేడుక వద్ద ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి శ్రీధర్, ఎఎస్‌పి నాగేశ్వరరావు పరిశీలించారు. అనుకోకుండా వర్షం పడితే వేదిక తడవకుండా మొత్తం వాటర్ ప్రూఫ్ గుడారం వేశారు. రిసెప్షన్ సందర్భంగా దాదాపు 50 వేల మందికి భోజన వసతి ఏర్పాటు చేస్తున్నారు. పరిశీలనలో డిఎస్‌పి వి.నారాయణస్వామిరెడ్డి, ఎస్ఐ మల్లిఖార్జున, ఎఎంసి చైర్మన్ వైవి సుబ్బయ్య, జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి, కుమ్మిత అంజిరెడ్డి, వైసిపి మండల అధ్యక్షులు వెన్నపూస వెంకటరెడ్డి ఉన్నారు.

ముఖ్యమంత్రి పర్యటన షెడ్యూల్

- 20న 10.55 గంటలకు దరిశిలోని శివరాజ్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- 11.00 గంటలకు హెలిప్యాడ్ వద్ద ప్రజలతో మాట్లాడతారు.
- 11.20 గంటలకు వివాహ రిసెప్షన్‌లో పాల్గొంటారు.
- 11.35 గంటలకు రిసెప్షన్ వేదిక నుండి శివరాజ్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు.
- 11.45 నుండి 12.00 గంటల వరకు దరిశిలోని స్థానిక నాయకులతో మాట్లాడతారు.
- 12.05 గంటలకు హెలికాప్టరులో తాడేపల్లికి బయలుదేరతారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠినచర్యలు



ఎస్‌పి మల్లికగర్గ్

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే కఠినచర్యలు తప్పవని జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మత్తులో వాహనాలు నడిపి బతుకు చిత్తుచేసుకోవద్దన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడి జీవితంలో కళంకం తెచ్చుకోవద్దని సూచించారు. ప్రతి వాహనదారుడూ రోడ్డు భద్రత నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. శనివారం మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 14 మందిని జైలుకు పంపినట్లు తెలిపారు. జిల్లాలో ప్రతి శనివారం అన్ని పోలీస్‌స్టేషన్ల పరిధిలో నోయాక్సిడెంట్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. బ్లాక్ స్పాట్స్, యాక్సిడెంట్ జోన్ ప్రాంతాల వద్ద జాగ్రత్త బోర్డులు, రేడియం స్టిక్కరింగ్, స్పీడ్‌బ్రేకర్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నేడు స్పందన కార్యక్రమం రద్దు

అనివార్య కారణాల దృష్ట్యా సోమవారం జరగవలసిన స్పందన కార్యక్రమం రద్దు చేస్తున్నట్లు ఎస్‌పి మల్లికగర్గ్ తెలిపారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికే గడపగడపకూ..

ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి

ప్రజాశక్తి-ఒంగోలు సబర్బన్

ప్రజా సమస్యల పరిష్కారానికే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఒంగోలు ఎమ్మెల్యే, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి తెలిపారు. 34వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ వెలనాటి మాధవరావు ఆధ్వర్యంలో స్థానిక లాయర్‌పేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ రోడ్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న బాలినేనికి ఘన స్వాగతం పలికారు. డివిజన్‌లోని ప్రతి ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, మున్సిపల్ కమిషనర్ ఎం.వెంకటేశ్వరరావు,. ఏసిపి వెంకటేశ్వరరావు మున్సిపల్ ఇంజినీర్ మాల్యాద్రి పాల్గొన్నారు.

కోల్ సొసైటీ

మరింత అభివృద్ధి చెందాలి

ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

కోల్ సొసైటీ నూతన భవనం ప్రారంభించటం సంతోషంగా ఉందని, సంస్థ మరింత అభివృద్ధి చెందాలని ఒంగోలు ఎమ్మెల్యే, వైసిపి రీజనల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ది గుంటూరు జిల్లా పొగాకు ఉత్పత్తిదారులు, క్యూరర్ల సహకార మార్కెటింగ్ సొసైటీ(కోల్ సొసైటీ) నూతన భవనాన్ని ఆదివారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డితో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలినేని శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కీర్తిశేషులు ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రూ.10 కోట్లు సిఎం నుంచి పొగాకు కొనుగోళ్లకు చేర్యలు చేపట్టామని, అందులో రూ.2 కోట్ల డబ్బులు మిగిలాయన్నారు. సొసైటీ అధ్యక్షులుగా.. సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా అయ్యాక అవినీతి లేకుండా, వచ్చిన డబ్బులను కూడబెట్టి కొత్త భవనం ఏర్పాటు చేయటం అభినందనీయమన్నారు. సుబ్బారెడ్డి కుమారుడు డాక్టర్ మురళీధర్‌రెడ్డి కోవిడ్ సమయంలో పేదలకు సేవలందించారన్నారు. సిఎం జగన్మోహన్‌రెడ్డి గతంలో ఎప్పుడూ లేనివిధంగా గత ఏడాది రూ.100 కోట్ల పొగాకు కొనుగోలు చేసి రైతులను ఆదుకున్నారన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కోల్ సొసైటీ అధ్యక్షులు తాటిపర్తి సుబ్బారెడ్డికి మాగుంట కుటుంబంతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయని, ప్రతి కార్యక్రమంలో ఆయన ఉత్సాహంగా పాల్గొంటారన్నారు. కోల్ సొసైటీకి 2 జిల్లాలకు చెందిందని, పొగాకు కొనుగోలు చేసి అమ్మకాలు చేపడుతుందన్నారు. పొగాకు రైతుల సంక్షేమం కోసం మరింతగా కృషి చేయాలని కోరారు. కోల్ సొసైటీ అధ్యక్షులు తాటిపర్తి సుబ్బారెడ్డి మాట్లాడుతూ గతంలో



కోల్ సొసైటీని ప్రారంభిస్తున్న బాలినేని

బొగ్గును ఎస్‌టిసి సొసైటీలకు ఇవ్వటం లేదని రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తమ నాన్న అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవరెడ్డి వద్దకు వెళ్ళి బొగ్గు కేటాయింపులు సగం ఎస్‌టిసి, సగం సొసైటీలకు ఇచ్చేలా ఆదేశాలు ఇచ్చారన్నారు. కోల్ సొసైటీ ఆధ్వర్యంలో గుంటూరు, సత్తెనపల్లి ప్రాంతాలలో భవనాలు, గోదాములు నిర్మించారన్నారు. 1983లో సొసైటీల ఆధ్వర్యంలో ఎరువుల వ్యాపారం జరిగిదన్నారు. చీరాల, సత్తెనపల్లి, ఒంగోలులో అవసరమైన గోదాములు నిర్మించామన్నారు. అదేవిధంగా పొగాకు కొనుగోళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్న సమయంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఐటిసి ఛైర్మన్ వద్దకు తీసుకెళ్ళి రైతులకు మెరుగైన ధర వచ్చేలా కృషి చేశారన్నారు. భవిష్యత్తులో కోల్‌సొసైటీ పొగాకు ఉత్పత్తిదారులు, క్యూరర్ల కోసం మరింతగా పనిచేస్తుందని తెలియజేశారు. అనంతరం అతిథులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఒంగోలు మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య, మాజీ ఛైర్మన్ మేదరమెట్ల శంకరారెడ్డి, పొగాకు ఉత్పత్తిదారులు, క్యూరర్ల సహకార సమాఖ్య అధ్యక్షులు వాకా బసివిరెడ్డి, కొత్తపట్నం ఎంపిపి లంకపోతు అంజిరెడ్డి, వైసిపి నాయకులు పెద్దిరెడ్డి సూర్యప్రకాష్ రెడ్డి, కోల్ సొసైటీ పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి

చెకుముకి సైన్స్ సంబరాలు ప్రారంభం

- ప్రతి విద్యార్థీ శాస్త్రవేత్తగా ఎదగాలి - ఎమ్మెల్యే కుందురు

ప్రజాశక్తి-పొదిలి

పొదిలిలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో జిల్లాస్థాయి చెకుముకి టాలెంట్ పరీక్ష, సైన్స్ సంబరాలు ఆదివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ముఖ్యఅతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జునరెడ్డి మాట్లాడారు. సమాజంలో ప్రజల మూఢనమ్మకాలు, మూఢ విశ్వాసాలను, ఇతర సామాజిక రుగ్మతలను పారద్రోలడానికి ప్రతి విద్యార్థీ శాస్త్రవేత్తగా ఎదగాలని ఆకాంక్షించారు. శిలాయుగం నుండి నేటివరకు అధునాతన సాంకేతిక పరిజ్ఞానం అందించిన ఎంతో మంది శాస్త్రవేత్తల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ముందుగా జిల్లాస్థాయి చెకుముకి ప్రతిభాపరీక్ష ప్రశ్నాపత్రాలను సిఐ సుధాకర్‌రావు, పలువురు దాతలు ఆవిష్కరించారు. అనంతరం జిల్లాస్థాయి పరీక్షల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థులు నిర్వహించిన పలు కార్యక్రమాలు అలరించాయి. అనంతరం జెవివి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గాజు పెంకులపై నడవడం, ఇనుప మేకులపై కూర్చోవడం తదితర సైన్స్ ఆధారిత ప్రజలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో రాష్ట్ర రెడ్డి జేఏసీ డాక్టర్స్ విభాగం సహాయ కార్యదర్శి ఎర్రం వెంకటరెడ్డి, జనవిజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు ఖాజా హుస్సేన్, ప్రధాన కార్యదర్శి జయప్రకాష్, ఉపాధ్యక్షులు దాసరి గురుస్వామి, రాష్ట్ర నాయకులు స్వరూపారెడ్డి, సుబ్రహ్మణ్యం, కుర్ర రామారావు, పొదిలి డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు డి.చంద్రశేఖర్, బి దేవప్రసాద్ పాల్గొన్నారు.



గాజు పెంకులపై నడుస్తున్న కమిటీ సభ్యులు

కొత్త పద్ధతుల్లో నేరాలు చేస్తున్నారు..

- **అపరిచితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి**
- **కోడిపందేల నిర్వాహకులపై నిఘా**
- **రోడ్డుప్రమాదాల నివారణకు పటిష్టచర్యలు**
- **శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయం**
- **ఎస్పీ వకుల్ జిందాల్**

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా, శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా సమిష్టి కృషి చేస్తున్నట్లు బాపట్ల జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. నేరస్తులు కొత్త పద్ధతుల్లో నేరాలు చేస్తున్నారని, అపరిచితుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. క్రిస్మస్, రానున్న నూతన సంవత్సర వేడుకలు, సంక్రాంతి పండగలను దృష్టిలో ఉంచుకొని తగిన ముందస్తు భద్రతా ఏర్పాట్ల కోసం జిల్లాలోని పోలీసు అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసినట్లు చెప్పారు. రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందేలు నిర్వహించే వారిపై, పేకాట ఆడే వారిపై నిఘా ఉంచామన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నిరోధం కోసం చేపడుతున్న చర్యలపై బాపట్ల జిల్లా ఎస్‌పి ఎస్పీ వకుల్‌జిందాల్‌తో ముఖాముఖి..

రోడ్డుప్రమాదాల నివారణ కోసం ప్రతి శనివారం నో యాక్సిడెంట్ డే నిర్వహిస్తున్నాం. నిద్ర మత్తు కారణంగా రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. సుదీర్ఘ దూరం ప్రయాణించే వాహన డ్రైవర్లు రహదారులపై ఉన్న రెస్ట్ ఏరియాలలో విశ్రాంతి తీసుకోవాలి. జిల్లాలోని బాపట్ల సబ్ డివిజన్ పరిధిలోని 23, చీరాల సబ్ డివిజన్ పరిధిలోని 31, రేపల్లె సబ్ డివిజన్ పరిధిలోని 21 మొత్తం 75 యాక్సిడెంట్ ప్రోన్ ఏరియాలు, బ్లాక్ స్పాట్స్ లను గుర్తించి, రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకోకుండా బందోబస్తుతో పాటు రోడ్డు భద్రత నియమాల పట్ల వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నాం.



ముఖాముఖి

దృష్టి మరల్చి నేరాలు

దృష్టి మరల్చి చేసే నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. అపరిచిత వ్యక్తులు, అనుమానితుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. నేరస్తులు కొత్త కొత్త పద్ధతులు అవలంబిస్తూ నేరాలకు పాల్పడుతున్నారు. మంచిగా, స్నేహంగా ఉన్నట్టు నటిస్తూ దొంగతనాలు చేస్తున్నారు. కొందరు వ్యక్తులు గుంపులుగా తిరుగుతూ ఒంటరిగా ఉన్న వారిని లక్ష్యంగా చేసుకొని ప్రణాళిక ప్రకారం మోసాలు చేస్తున్నారు. బైక్ మీద నుంచి కింద పడినట్లు నటించి సహాయం కోరుతున్నారు. అతడికి సహాయం చేస్తున్న సమయంలో బ్యాగ్‌లను, పర్స్‌లను దొంగలిస్తున్నారు. ప్రజలు విజ్ఞతతో వుండి మోసం జరిగినప్పుడు సమీపంలో ఉన్న పోలీస్‌స్టేషన్ లో ఫిర్యాదు చెయ్యాలి లేదా డయల్ 100కు ఫోన్ చేయాలి.

సైబర్‌స్టాకింగ్ పట్ల అప్రమత్తత అవసరం

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి మరొక వ్యక్తిని పదేపదే వేధించడాన్ని సైబర్‌స్టాకింగ్ అంటారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం ద్వారా ఒక వ్యక్తిని లేదా వ్యక్తుల సమూహాన్ని వేధించడానికి ఇబ్బందికర విషయాలను ఇ-మెయిల్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా ద్వారా పంపడం జరుగుతుంది. సైబర్‌స్టాకింగ్ అనేది ముఖ్యంగా మహిళకు ఒక పెద్ద ప్రమాదకర అంశంగా మారింది. సోషల్ మీడియా ఖాతాలను యాక్సెస్ చేయడం ద్వారా ఆన్‌లైన్ కార్యకలాపాలు, వ్యక్తిగత సమాచారాన్ని తెలుసుకుంటున్నారు. జీపీఎస్, లేదా కొన్ని స్పైవేర్ లను ఉపయోగించి లొకేషన్‌ను ట్రాక్ చేస్తున్నారు. ఇలాంటి వారి పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలి.

డిజిటల్ చెల్లింపులలో జాగ్రత్త..

క్రెడిట్ కార్డ్, డెబిట్ కార్డ్ సేవలను చాలా సులభతరంగ సైబర్ నేరగాళ్ళు హ్యాక్ చేస్తున్నారు. అప్రమత్తంగా లేకుంటే మీ కార్డులోని సొమ్ము సైబర్ నేరగాళ్ల స్వాహా చేస్తారు. ప్రస్తుత సాంకేతిక యుగంలో చాలా మంది డిజిటల్ చెల్లింపులు చేయడానికి డెబిట్, క్రెడిట్ కార్డ్‌లను ఉపయోగిస్తున్నారు. డిజిటల్ చెల్లింపులు చేయడానికి తమ కార్డులను ఉపయోగించే వారి సంఖ్య పెరగడంతో, ఆ తరహా మోసాలకు పాల్పడే వారి సంఖ్య కూడా పెరుగుతుంది. కార్డు స్వైప్ చేసినప్పుడు సైబర్ నేరగాళ్లు మీ డేటాను క్లోన్ చేసి మరో కార్డు తయారు చేస్తారు. మీ క్రెడిట్ లేదా డెబిట్ కార్డు స్వైప్ చేసినప్పుడు అక్కడ అంతకుముందే సైబర్ నేరగాళ్ల ఏర్పాటు చేసిన స్కిమ్మర్‌లోకి మీ డేటా వెళ్తుంది. వారు క్షణాల్లో ఖాతాదారుల వేలాది రూపాయలు స్వాహా చేస్తారు. అప్రమత్తతతో మాత్రమే డిజిటల్ మోసాలను అరికట్టవచ్చు.

ఆధార్ కార్డుతో సైబర్ మోసాలు

ఆధార్ కార్డు మోసాలు భారీగా పెరిగిపోతున్నాయి. సైబర్ మోసగాళ్లు బ్యాంకు ఖాతాలకు లింక్ చేయబడిన ఆధార్ వివరాలను, వేలిముద్రలను రూపొందించి వాటిని ఉపయోగించి ఖాతాల్లో ఉన్న నగదును కాజేస్తున్నారు. బయోమెట్రిక్‌లను లాక్ చేయడం ద్వారా మీరు మీ ఆధార్‌ను సురక్షితం చేసుకోవచ్చు. దీనివల్ల మీకు వ్యతిరేకంగా మీ బయోమెట్రిక్‌ను మరియు ఐరిస్ వేలిముద్రను ఎవరూ ఉపయోగించలేరు.